



# వార్తాప్రభ


RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 154 | ది. 20-8-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 154 | Date : 20-8-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## సింధు జలాల ఒప్పందం: నెహ్రూపై మరోసారి విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

- సింధు జలాల ఒప్పందం నెహ్రూ చేసిన చారిత్రక తప్పిదం అన్న ప్రధాని మోదీ
- దేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని తీవ్ర విమర్శలు
- ఒప్పందం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- గతాన్ని వదిలి ప్రస్తుత సమస్యలపై మాట్లాడాలని కాంగ్రెస్ డిమాండ్



**న్యూఢిల్లీ , ఆగస్టు 19 (వార్తాప్రభ) :** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో నెహ్రూ చారిత్రక తప్పిదానికి పాల్పడ్డారని, తద్వారా దేశ రైతాంగానికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మంగళవారం జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "నెహ్రూ దేశాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు విభజించారు. మొదట రాడ్‌క్లిఫ్ లైన్‌తో, ఆ తర్వాత సింధు జలాల ఒప్పందంతో దేశానికి నష్టం చేకూర్చారు" అని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం కింద సింధు నది జలాల్లో 80 శాతం నీటిని పాకిస్థాన్‌కు ధారాదత్తం చేశారని ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత తన కార్యదర్శి వద్ద ఈ ఒప్పందం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదని నెహ్రూ స్వయంగా తన తప్పును అంగీకరించారని మోదీ తెలిపారు. ఈ ఒప్పందం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచారని విమర్శించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం వచ్చాకే వారి అభివృద్ధి మొదలైందని అన్నారు. ఎన్డీయే హయాంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.

**నెహ్రూను నిందించడం అలవాటుగా మారింది: ప్రియాంక**

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, తమ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే పదేపదే నెహ్రూను నిందిస్తోందని ఆమె విమర్శించారు. "గతాన్ని పదేపదే తవ్వడం మానేసి, వర్తమానంలో జరుగుతున్న విషయాలపై సమాధానం చెప్పాలి. ఓట్ల దొంగతనం ఆరోపణలపై ఎందుకు మౌనంగా ఉన్నారు? ప్రజలకు జవాబుదారీగా ఉండాలి" అని పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రియాంక డిమాండ్ చేశారు.

### ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ

# పేదల కోసమే..

## పీ4 అమలు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- సాయంతో పాటు...భరోసాను ఇచ్చేలా మార్గదర్శులు బాధ్యత తీసుకోవాలి
- మార్గదర్శుల చేయూతను బంగారు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలి
- టీడీపీతోనే ఆడబిడ్డలకు అండలం
- ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరుతో పథకం తెస్తాం
- నేనూ మార్గదర్శినే...250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా
- అడాప్ట్ ట్రీని కుప్పంలోని బంగారు కుటుంబానికి అందించిన సీఎం
- సాయంచేసి జీవితాలు బాగు చేస్తున్నారంటూ బంగారు కుటుంబాల భావోద్వేగం



**అమరావతి,ఆగస్టు 19 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయమూ పేదలను దృష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."పేదరిక నిర్మూలన ఎన్టీఆర్ సిద్ధాంతం. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని భావించే సిద్ధాంతాన్ని బలంగా నమ్మి పరిపాలన చేస్తున్నాం. అందుకే ప్రతినిత్యం పేదల కోసమే ఆలోచన చేస్తున్నాం. పేదల అభ్యున్నతికే నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చింది. ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం. సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ఇటీవలే ఓ అజ్ఞాత భక్తుడు తాను స్థాపించిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ. 140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని తిరుమల వెంకన్నకు ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున విరాళం ఇచ్చినా.. తన పేరు బయటకు తీసుకురావద్దని కోరారు. ఇలా కొంత మంది తమకు తోచిన రీతిలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా.. రాని తృప్తి, సంతృప్తి పేదలకు సేవ చేసినా.. సాయం చేసినా కలుగుతుంది.

**చెప్పడమే కాదు... చేసి చూపిస్తున్నాను...** "నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుం బాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచిం చాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుం బాలకు భరోసాగా ఉండాలి. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మానవత్వం ఉన్న మనుషులుగా బతకాలి. చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలి. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. అందుకే సమాజం కోసం పని చేయాలని కోరుతున్నాను. పీ4 అమలు విషయంలో ఇకపై ప్రతి రోజూ మానిటరింగ్ ఉంటుంది... మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఆదాయం ఉండాలి... పేదలకు సేవ చేయాలనే తపన ఉండాలి..**

"పేదలకు సేవ చేయాలన్నా... సంక్షేమం అందించాలన్నా... సంపద సృష్టించాలి. ఆదాయాన్ని తీసుకురావాలి. పేదలకు మేలు చేయాలనే మనస్సు ఉండాలి. అప్పుడే సంక్షేమం అందివ్వగలం. ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నాం. సంపదను సృష్టికి కృషి చేస్తున్నాం. సంపద సృష్టించి.. ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం మాది. ఈ నెలలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి నెలా ఇచ్చే పెన్షన్లు ఇచ్చాం, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం. తల్లికి వందనం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేశాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశాం. ఆడబిడ్డలతో సహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలి...ఉద్యోగం, ఉపాధి పొందాలి. ఉపాధి నిమిత్తం వెళ్లే ఆడబిడ్డలకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇలాంటి ఎన్నో పథకాలు పేదలకు అందించాలంటే దూరదృష్టి కావాలి. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించాం. విజన్ 2020 రూపొందిస్తే ఆనాడు అందరూ విమర్శించారు. కానీ ఆనాడు నేను చెప్పిన దానికంటే.. తెలంగాణ, హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందాయి. ఇప్పుడు విజన్ 2047 రూపొందించాం. 2047 పెద్ద దూరం లేదు 22 ఏళ్లు మాత్రమే ఉంది. ఈ ప్రణాళికలు నిజం కావాలంటే... ప్రభుత్వాల్లో కంటిన్యూటి ఉండాలి. ప్రస్తుతం హెచ్‌సీఎల్ వంటి సంస్థ గన్నవరంలో 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. 2019లో ప్రభుత్వం కొనసాగిఉంటే...మరింత మందికి ఉద్యోగాలు ఇచ్చేది..ఉపాధి చూపించేది. అందుకే అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు." అని చంద్రబాబు చెప్పారు.

### తెలుగోడి సత్తా చూపించాల్సిన

# టైమొచ్చింది..

## చంద్రబాబు, కేసీఆర్, పవన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ కీలక విజ్ఞప్తి



**హైదరాబాద్, ఆగస్టు 19 (వార్తాప్రభ) :** ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రకటించడం అభినందనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీఏ కూటమి దుర్వినియోగం చేస్తోందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తున్న ఇండియా కూటమి ఒకవైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరోవైపు ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ పడుతున్నాయని చెప్పారు. ఈ ఎన్నికను అందరూ విచక్షణతో గమనించాలని కోరారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ తెలుగు వాడిపై ఉందని అన్నారు. పీవీ నరసింహా రావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. టీడీపీ, వైసీపీ, బీఆర్ఎస్, జనసేన, ఎంఐఎం పార్టీలు అన్నీ జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. చంద్రబాబు, కేసీఆర్, పవన్ కల్యాణ్, జగన్‌లు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదని.. మనందరం ఒక్కటే అనే నిదానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన సమయం అని అన్నారు. సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ సభ్యుడు కాదు.. రాజ్యాంగ పరిరక్షకుడిలా పనిచేస్తాడని చెప్పారు. గతంలో నంద్యాల నుంచి పీవీ నరసింహా రావు పోటీ చేస్తే.. ఎన్టీఆర్ సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా సుదర్శన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీదా ఉందని అన్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక...

### హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్లు
- పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదన్న కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణ



**హైదరాబాద్, ఆగస్టు 19 (వార్తాప్రభ) :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్లు హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణార్హత లేదని, ఆ కమిషన్ సమర్పించిన నివేదికను కొట్టివేయాలని వారు కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ విధంగా ఉందని వారు పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదికకు ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని, అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను స్వీకరిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# చంద్రబాబు వల్ల మా కడుపు నిండుతోంది..

- మంత్రి సవితతో పేదలు, కార్మికులు
- విజయవాడ రాణిగారితోట అన్న క్యాంటీన్ ను సందర్శించిన మంత్రి
- భోజనం చూస్తున్న వారితో మాటామంతి
- రూ.5ల భోజనంతో కడుపు నింపుకుంటున్నాం...
- ఇంటి భోజనంలా ఉంది...
- కూలి డబ్బులు మిగిలుతున్నాయి...
- చంద్రబాబుకు, పవన్ కు, లోకేశ్ కు ధన్యవాదాలు
- పాలనలో చంద్రబాబే నెంబర్ వన్
- మంత్రి సవితతో కార్మికులు, పేదలు





**(అమరావతి/విజయవాడ,ఆగస్టు 19 (వార్తాప్రభ) :** భోజనం చాలా బాగుంది... ఇంటి భోజనంలా రుచిగా ఉంది... అన్న క్యాంటీన్ వల్ల కడుపు నిండా భోజనం చేస్తున్నాం... చిన్న చిన్న షాపులో పనిచేస్తున్న మాలాంటి వాళ్లకు రూ.5 లకే భోజనం దొరుకుతుండడంతో డబ్బులు మిగులుతున్నాయి... చాలా ఆనందంగా ఉంది... సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి లోకేశ్ కు మా ధన్యవాదాలు... పాలనలో సీఎం చంద్రబాబే నెంబర్ వన్... అని అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న పేదలు, కార్మికులు కొనియాడుతున్నారు. మంగళవారం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వస్తున్నారు. మార్గంలోని విజయవాడలోని రాణిగారితోట బాలాజీ నగర్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను సందర్శించారు. అక్కడ భోజనం చేస్తున్నవారితో ముచ్చటించారు. సామాన్యురాలిలా తాను కూడా లైన్ లో నిల్చొని, రూ.5ల టోకెన్ తీసుకుని భోజనం చేశారు. తనతో పాటు భోజనం చేస్తున్న వారిని పేరు పేరునా అప్యాయంగా పలుకరించారు. భోజనం ఎలాగుంది... ఏం చేస్తున్నారు.. ఎక్కడి నుంచి వచ్చారు...? అంటూ కుశల ప్రశ్నలు వేశారు. అందుకు అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్నవారంతా సంతృప్తి వ్యక్తం చేశారు. 'ఇంటి భోజనంలా రుచిగా ఉంది.. కూలి పనిచేసుకుంటున్న మాలాంటి వారికి అన్న క్యాంటీన్ వల్ల ఎంతో మేలు కలుగుతోంది.. రూ.5లకే కడుపు నింపుగా భోజనం చేస్తున్నాం... బయట హెూటల్ లో తినలేక ఆకలితో కడుపు మాడ్చుకునేవాళ్లం... ఇప్పుడు కూలి డబ్బులు మిగులుతున్నాయి... మా కష్టాన్ని తెలుసుకుని అన్న క్యాంటీన్లు ప్రారంభించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు... చంద్రబాబు వల్ల మా కడుపు నిండుతోంది.... పాలనలో సీఎం చంద్రబాబే నెంబర్ వన్..' అంటూ తమ ఆనందాన్ని అక్కడి వారంతా వ్యక్తంచేశారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పథకాలు అందాయా... ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వినియోగించుకున్నారా..? అని అక్కడ భోజనం చేస్తున్న మహిళలను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఛార్జీలు మిగిలాయని, ఆ డబ్బులతో కుటుంబ అవసరాలు తీరుతున్నాయని మహిళలు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మరిన్ని పథకాల గురించి మంత్రి సవిత వివరించారు. చంద్రబాబు పాలనపై ప్రజల నుంచి వచ్చిన సానుకూల స్పందనపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. అంతకు ముందు అన్న క్యాంటీన్ సందర్శనకు వచ్చిన మంత్రి సవిత పరిసరాలను, పాత్రలు శుభ్రం చేసే గదిని పరిశీలించారు. అన్న క్యాంటీన్ ను, ఎప్పటికప్పుడు ఆహార పదార్థాల పాత్రలను, ప్లేట్లను శుభ్రం చేస్తున్న సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. పేదలకు, కార్మికులకు రూ.5లకే భోజనం అందించాలన్న సీఎం చంద్రబాబు లక్ష్య సాధనలో భాగమైన సిబ్బంది సేవలను కొనియాడారు. మంత్రి సవిత వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన 'కొరియా రిపబ్లిక్' కాన్సుల్ జనరల్

### -పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థపై ప్రశంస



**తిరుపతి,ఆగస్టు 19 (వార్తాప్రభ) :** చెన్నైలోని కొరియా రిపబ్లిక్ కాన్సుల్ జనరల్ చాంగ్ న్యూన్ కిమ్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. కొరియా ట్రేడ్-ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ (కోట్రా) అధికారులు, కొరియన్ వ్యాపార ప్రతినిధుల బృందంతో కలిసి విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలపై సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి సమగ్ర ప్రదర్శన ఇచ్చారు. వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, సామాజిక మౌళిక సదుపాయాలు, శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు వలన ఒనగూరే నిర్దిష్ట ప్రయోజనాలను వివరించారు. ఎల్ జి ఎలక్ట్రానిక్స్‌ను ఉదహరిస్తూ, శ్రీసిటీలో అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక సరఫరా గొలుసు, పర్యావరణ వ్యవస్థను హైలైట్ చేశారు. ఉత్సాహంగా చర్చల్లో పాల్గొన్న ప్రతినిధి బృందం, వివిధ ప్రశ్నల ద్వారా శ్రీసిటీలోని పలు పారిశ్రామిక జోన్లు, సామాజిక మౌళిక సదుపాయాలు, హరిత కార్యక్రమాలు తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. కాన్సుల్ జనరల్ పర్యటనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కొరియా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. 31 దేశాలకు చెందిన 240ం కంపెనీలకు నిలయంగా అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా శ్రీసిటీ మారిందన్న ఆయన, ఈ పయనంలో కొరియా కీలక పాత్రను ప్రస్తావించారు. ఆ దేశానికి చెందిన ఎల్జీ,

### తీరం దాటిన వాయుగుండం..

# ఉత్తరాంధ్రలో వర్షాలు

**అమరావతి,ఆగస్టు 19 (వార్తాప్రభ) :** వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం ఈరోజు మధ్యాహ్నం తీరం దాటింది. విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. వాయుగుండం ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటింది. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో కదిలిన వాయుగుండం.. మధ్యాహ్నం తీరాన్ని తాకింది. వాయుగుండం ప్రభావంతో గంటకు 35 - 45 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని, ఉత్తరాంధ్రలో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

## శ్రీ వేనూతల కాటమరాజు ఆలయ హద్దులను గుర్తిస్తూ సర్వే చేయండి..

● ఫారెస్ట్,సర్వే అధికారులకు ఆలయ కమిటీ నాయకులు వినతి





**మార్కాపురం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** శ్రీ వేనూతల కాటమరాజు ఆలయ హద్దులను గుర్తిస్తూ సర్వే చేయాలని డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటేశ్వర్లు మరియు ఫారెస్ట్ రేంజ్ అధికారి పిచ్చి రెడ్డిలను ఆలయ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ లు కోరారు. ఈ సందర్భంగా నాయకులు అధికారులతో మాట్లాడుతూ ఇప్పుడున్న గుండం చర్ల ద్వారా వెళ్ళు దారి వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్నందున వేరే దారిని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. పెద్దారవీడు మండలంలోని ఇతర దారులను కనుగొని ఆలయానికి వెళ్ళుటకు మార్గం ఏర్పాటు చేయవలసిందిగా అభ్యర్థిస్తూ అధికారులకు నాయకులు కలిసారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎమ్మార్వో తో చర్చించి సర్వే డేట్ తెలియపరుస్తామని దేవస్థానం నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, సలహాదారులు మెట్ల చెంచయ్య యాదవ్, సభ్యులు బోరీగొర్ల గాలయ్య యాదవ్, ముంగమూరు రమణ యాదవ్ తదితర నాయకులు అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

## మోటార్ సైకిల్ దొంగతనం కేసులలో ముద్దాయి లకు మూడేళ్లు జైలు శిక్ష

**మైలవరం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** మోటార్ సైకిల్ దొంగతనం కేసులో ఇద్దరు ముద్దాయిలకు మూడేళ్లు జైలు శిక్ష విధిస్తూ మైలవరం జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యం.శైలజ తీర్పు నిచ్చారు.మైలవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి.మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనంపై గతంలో వచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక స్టేషన్ సిబ్బంది సహకారం తో కేసులు సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి ముద్దాయిలను పట్టుకున్నామని తెలిపారు. ఏ 1 ముద్దాయిగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం పరిధిలోని గంగినేని పాలెం గ్రామానికి చెందిన మాదగోని నాగ తిరుపతి బాబు (నాని-24), ఏ 2 ముద్దాయిగా గంగినేని పాలెం గ్రామానికే చెందిన పల్లెపు మారేశ్వరరావు(36) ఉన్నారని వారి నుంచి చోరి సొత్తు స్వాధీన పరచుకుని ఛార్జ్ షీట్ వేసి కోర్ట్ లో హాజరు పరిచామన్నారు.ఈ ఇద్దరు నిందితులను 12 సెప్టెంబర్ 2024 వ తేదిన అరెస్ట్ చేసి రెండు మోటార్ సైకిల్ ని రికవరీ చేయడం జరిగిందని వెల్లడించారు.మైలవరం కోర్టువారు సాక్షులను విచారించి సాక్షులు చెప్పిన సాక్షాన్ని పరిగణలోకి తీసుకొని ముద్దాయిలపై నేరం రుజువు కావడంతో వీరికి జడ్జి 3సంవత్సరాలు శిక్ష విధించారని ఎస్ఐ పేర్కొన్నారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.కృష్ణ కిషోర్ వాదనలు వినిపించారని తెలిపారు.మైలవరం జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యం. శైలజ ఉత్తర్వుల ప్రకారం శిక్ష పడిన ఇద్దరు ముద్దాయిల ను నూజివీడు సబ్ జైలు నందు వశపర్చడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## 24న ఉచిత గుండె వ్యాధి పరీక్ష చికిత్స శిబిరం



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కాకినాడ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి సంజీవని ట్రస్టు ,ట్రస్టు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామ్యంతో ఈనెల 24న ఉచిత గుండె వ్యాధి పరీక్ష, చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్టు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామకృష్ణ, కోరమండల్ హెచ్ ఆర్ అధికారి వంశీ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే చిన్నారులకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. స్థానిక వాకలపూడి లోనున్న కోరమండల్ హాస్పిటల్ ప్రాంగణంలో 24 ఆదివారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే చిన్నారుల లక్షణాలను డాక్టర్ రామకృష్ణ వివరిస్తూ పెదవుల చుట్టూ,చర్మం నీలి రంగులోకి మారడం, శ్వాస తీసుకోవడం ఇబ్బంది,ఆహారం తీసుకోకపోవడం,ఎదుగుదల లేకపోవడం, నీరసంగా ఉండడం వంటి వారు ఈ శిబిరంలో సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.పరీక్షలు నిర్వహించిన అనంతరం శ్రీ సత్య సాయి సంజీవని ట్రస్టు వారి భాగస్వామ్యంతో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించబడుతుందని రోగికి, ఇద్దరు సహాయకులకు ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించబడుతు ందన్నారు. పెద్దలకు గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు ట్రస్టు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామ్యంతో ఉచితంగా నిర్వహించబడుతుందని డాక్టర్ రామకృష్ణ వివరించారు.వివరాలకు 80197 00720 824769 8182 మరియు 799 33 33 116 లో సంప్రదించవచ్చు అన్నారు.

## డాక్టర్ సలహా పాటించండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి



**తిరువూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ కే మనోజ విజ్ఞప్తి గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి చుట్టుపక్కల మనము నివసించే ప్రదేశాలను శుభ్రంగా ఉంచండి వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకోండి ప్రతిరోజు కాచి చల్లార్చిన నీటిని త్రాగండి వర్షాల వలన విష జ్వరాలు వైరల్ ఫీవర్ వచ్చే ప్రమాదం జ్వరాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా డాక్టర్ను సంప్రదించండి డాక్టర్స్ సలహాలు సూచనలు పాటించండి చిన్నపిల్లలను తలచిన గోడలను తాకనివ్వరాదు గోడలు తడిసి విద్యుత్ సప్లై వచ్చే ప్రమాదం ఉంది ఇంటిలో గృహనులు అందరూ తడిచిన చేతులతో విద్యుత్ పరికరాలు ఆన్ చేయవద్దు అలా చేయడం ద్వారా మన ప్రాణాలకు ప్రమాదం అవసరమైతేనే విద్యుత్ పరికరాలు వాడండి చుట్టుపక్కల కాళ్ళు ప్రదేశాల నుండి వర్షాలకు ఉపసర్పాలు వచ్చే ప్రమాదం ఉంది కాళీ ప్రదేశాల యజమానులు హెచ్చరిక కాళీ ప్రదేశాలలో ఉన్న చెట్లను తీసివేయండి ప్రజలకు ఏదైనా హాని జరిగితే కాళీ ప్రదేశాల యాజమాన్యాలపై మున్సిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు ప్రజారోగ్య ప్రాణరక్షణ మా ధ్యేయం మున్సిపల్ కమిషనర్

## కూటమి విజయానికి పాటుపడిన వారికి సముచిత స్థానం..

-నెట్టెం శ్రీ రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య...



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం, ముండ్లపాడు గ్రామంలో పి.ఎ.సి.ఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ , ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లు కమిటీ సభ్యులను అభినందించారు. ముళ్ళపాడు గ్రామంలో పీ.ఏ.సీ.ఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. కమిటీ చైర్మన్‌గా ఉమ్మనేని పుల్లారావు, డైరెక్టర్లుగా ఏసుపోగు బ్రహ్మం, దేవరకొండ ఆదిలక్ష్మి బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ , ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు చెప్పి, అభినందించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగానికి ప్రాముఖ్యత ఇస్తోందని అన్నారు. నియోజకవర్గంలో రైతాంగ సంక్షేమానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పదవులను అలంకారప్రాయంగా చూడవద్దని, బాధ్యతాయుతంగా ఉంటూ అందరినీ కలుపుకుపోతూ ప్రజల మంచి కోసం పని చేయాలని సూచించారు.అందరం కలిసి ముందుకు సాగుతూ నియోజకవర్గ అభివృద్ధిని సాధించుకుందామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పదవులు పొందిన వారు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిపి వేగినేటి గోపాలకృష్ణ,డీసీ చైర్మన్ ఏలూరు గోపాలరావు మరియు వివిధ గ్రామాల పి ఏ సి ఎస్ అధ్యక్షులు తొండపు జగన్మోహనరావు (లింగాల), ముల్లంగి రామకృష్ణారెడ్డి (పోచంపల్లి), కట్ట వెంకట నరసింహారావు (గౌరవరం), కర్ల వెంకటనారాయణ (పెనుగంచిప్రోలు), ధూళిపాళ్ల లక్ష్మణరావు (జగ్గయ్యపే ట)(ఎల్ ఎస్ సీ ఎస్ )యానాల గోపీచంద్ (అనుమంచిపల్లి) ( కె ఎఫ్ సీ ఎస్ )బోల్నేడిఅప్పారావు(బండిపాలెం), పెంటేల శ్రీనివాసరావు (డబ్బాకుపల్లి), వేముల వెంకటేశ్వరరావు (తోట చర్ల), చెరుకూరు సాంబశివరావు (తొర్రగుడిపాడు) మరియు నీటి సంఘం అధ్యక్షులు గుత్తా హనుమంతరావు, కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయ మాజీ డైరెక్టర్ చంద్రుపట్ల లక్ష్మీనరసింహారావు, ఉమ్మనేని నరసింహారావు మాజీ సొసైటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నలజాల నరసింహారావు, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ అధికారుల అశ్రద్ధ వల్ల చెరువు కల్వర్టు కోతకు గురౌతుంది - మాజీ ఎంపిపి వేగినేటి



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు చెరువు కట్ట అలుగు కల్వర్టు రెండు నెలల క్రితం కొత్త ప్రభుత్వం నిధులతో కట్టారని, కానీ ఆర్ అండ్ బీ అధికారులు అశ్రద్ధ తో కల్వర్ట్ కు ఇరు వైపుల తారు రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల మళ్ళీ రోడ్డు వరదకు కొత్తకు గురువుతుందన్న పెనుగంచిప్రోలు మండల మాజీ ఎంపిపి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేగినేటి గోపాల కృష్ణ మూర్తి అన్నారు, మంగళవారం ఆయన గృహం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం కు చెడ్డ పేరు రాకూడదని నాభిప్రాయం తెలుపు తున్నాను, మన ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ ప్రభుత్వం నుండి నిధులు వచ్చే విధంగా కృషి చేశారని కానీ ఆర్ అండ్ బీ అధికారులు అలసతంతో కల్వర్టు కు ఇరు వై పుల తారు రోడ్డు వేశారని అలాకాకుండా కల్వర్టు కు ఇరు వై పుల 20 మీటర్ల సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తే వరదకు కల్వర్టు కొత్తకు గురికాదని వేగినేటి తెలిపారు. అలాగే చెరువు కట్ట వద్ద నుండి సోబాయి గుడెం వెళ్లి రోడ్డు కల్వర్టు కుడా ఇలాగే తారు రోడ్డు వేయడం వల్ల ఎప్పుడు వరద రాగానే రోడ్డు కొత్తకు గురవు తుందని అలాకాకుండ అధికారులు కల్వర్టు కు ఇరు వై పుల 20 మీటర్లు సిమెంట్ రోడ్డు వేయాలని అప్పుడే కల్వర్టు లు వరదలకు కోతకు గురికావని పేర్కొన్నారు. ఈ అధికారులు చేసిన పనికి బిల్లులు రాకముందే కల్వర్టు లు వరదలకు కొత కు గురౌ తున్నాయి అన్ని ఇప్పటి కయినా ఆర్ అండ్ బీ అధికారులు కూటమి ప్రభుత్వం కు మంచి పేరు వచ్చేలా పని చేయాలని సూచించారు.

## జగన్మోహన్ రెడ్డితో చర్చకు నేను సిద్ధం ఎమ్మెల్యే కొలిక్కిపూడి



**తిరువూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** అమరావతి పై జగన్ తో చర్చకు నేను సిద్ధం అంటూ సవాలు విసిరిన ఎమ్మెల్యే కొలికపూడి అమరావతి పై విషపు రాతలు రాస్తూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడు.....తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడిజగన్ ఒక సైకోఅమరావతిపై చర్చకు నేను సిద్ధం జగన్ మీరు సిద్ధమా మీరు కాకపోతే వైసిపి నుంచి ఎవరు వచ్చినా నేను సిద్ధంగా వున్నా... కొలికపూడి గత వారం నుంచి విపరీతంగా వర్షాలు కురుస్తుంటే చిన్నపాటి వర్షానికి అమరావతి మునిగిందని జగన్ తన మీడియా ద్వారా ఊదరగొడుతున్నాడు 2014లో ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధాని అని చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని దానికి అప్పటి మిత్రపక్షమైన బిజెపి మద్దతు పలికగా బయట నుంచి జనసేన మద్దతు పలికింది అసెంబ్లీలో వైసీపీ కూడా మద్దతు పలికింది జగన్ తన సొంత ఇంటిని తాడేపల్లిలో కట్టుకున్నాడని తాడేపల్లిలో జగన్ ఇల్లు మునిగిందా అని జగన్ సూటిగా ప్రశ్నించిన ఎమ్మెల్యే కొలికపూడి400 చరిత్ర గల హైదరాబాదు చిన్నపాటి వర్షానికి అతలాకుతలం అవుతుంటే దక్కన్ ప్రాంతానికి అత్యంత ఎత్తులో ఉన్న హైదరాబాదే వర్షానికి నీట మునుగుతుంది జగన్ కి గుర్తు చేసిన ఎమ్మెల్యే కొలికపూడి సముద్ర మట్టానికి అత్యంత దగ్గరగా ఉండే అమరావతిలో చిన్నపాటి వర్షం కురిస్తే చిన్నపాటి వర్షానికి అమరావతి మునిగిందని జగన్ చెప్పటం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే కొలికపూడి అన్నారుచంద్రబాబు దూర దృష్టి తో కొండవీటి వాగు నిర్మాణాన్ని చేపట్టి ఆ వాగు ద్వారా వరద నీటిని నదిలోకి మరలించటం జరిగిందని జగన్ కి గుర్తు చేశారు 2019లో వైసిపి ప్రభుత్వం లో అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ రాయపూడిలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టింది నిజమా పకృతి కన్నెర్ర చేస్తే ప్రళయాలు తప్పదని ముంబయి ,జమ్మూ కాశ్మీర్ లలో సంభవించిన వరదలే సాక్ష్యం ఇప్పుడే పుట్టిన అమరావతిని పసికూన ను జగన్ నాశనం చేయాలనుకుంటే అమరావతి రైతులు ఉద్యమం చేపట్టి జగన్ పాతాళ లోకానికి తొక్కేసారని కొలికపూడి గుర్తు చేసారుఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి ఖాళీల భర్తీతో పాటు ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి చేయాలి

-కేంద్ర మంత్రిని కోరిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు



**న్యూఢిల్లీ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కేంద్ర కార్మిక, ఉపాధి యువజన,క్రీడా వ్యవహారాల మంత్రి డా. మాన్సుఖ్ మాండవియాని కలిసి ప్రజలకు సంబంధించిన రెండు ముఖ్య అంశాలపై విజ్ఞప్తి చేశారు. కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రిలో సిబ్బంది కొరత సమస్యను ప్రస్తావించారు. 500 పడకల సామర్థ్యం గల ఈ ఆసుపత్రిలో మొత్తం 205 పోస్టులు మంజూరై ఉన్నప్పటికీ, ప్రస్తుతం 88 కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు 43% సిబ్బంది కొరత ఉంది. ఇందులో స్పెషలిస్టులు,సీనియర్ రెసిడెంట్స్,నర్సింగ్ ఆఫీసర్లు, టెక్నీషియన్లు వంటి విభాగాలు ఉన్నాయి. తూర్పు గోదావరి మరియు పరిసర జిల్లాలకు చెందిన 2 లక్షలకు పైగా కార్మికులు, వారి కుటుంబాలు ఈ ఆసుపత్రిపై ఆధారపడుతుండగా, సిబ్బంది కొరత వలన రోగులకు సమయానికి చికిత్స అందడంలో ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు.ఖాళీలను తక్షణం భర్తీ చేసి ఆసుపత్రి పూర్తి స్థాయి సేవలు అందించేలా చూడాలని ఆయన మంత్రిని కోరారు. అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి అవసరాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో జాతీయ క్రీడా ప్రావీణ్య కేంద్రాలు (ఎన్ సిఇ) ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఖేలో ఇండియా ప్రాజెక్టుల పూర్తి, ప్రతి జిల్లాలో అదనపు ఖేలో ఇండియా సెంటర్స్, రాయలసీమలో కొత్త SAI ఎస్ఎఐ ట్రైనింగ్ సెంటర్ స్థాపన వంటి ప్రతిపాదనలను సమర్పించారు. కాకినాడ ఈఎస్ఐసి ఆసుపత్రి కార్మికుల కుటుంబాలకు జీవనాధారం.ఖాళీలు భర్తీ చేస్తే ఆరోగ్య సేవలు మెరుగుపడతాయి.అదే విధంగా ఖేలో ఇండియా ప్రాజెక్టులు పూర్తయి, కొత్త క్రీడా మౌలిక వసతులు ఏర్పడితే యువత ప్రతిభ వెలుగులోకి వస్తుంది.ఈ రెండు రంగాల్లోనూ కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుంటుందని నమ్ముతున్నాను" అని సతీష్ బాబు తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే లో కొమ్మారెడ్డి ప్రతిభా



**కృత్తివెన్ను,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** పర్వతరెడ్డి ఆనంద్ మినీ స్టేడియం, ఒంగోలు , ఆంధ్ర ప్రదేశ్ నందు జరిగిన అయిన సియకో క్రై కరాటే ఇంటర్నేషనల్ వారిచే గుర్తింపు పొందిన సిద్దార్థ కరాటే డో అకాడమీ వారిచే నిర్వహింపబడిన ఈ పోటిలలో వివిధ రాష్ట్రాల నుండి సుమారు 500 మంది పైన విద్యార్థులు పాల్గొన్నారు. అందులో పాల్గొన్న కొమ్మారెడ్డి విద్యార్థి టి. దీక్షిత్ ( 4 వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచి 10 సంవత్సరాల లోపు కటా విభాగంలో ప్రథమ స్థానం సాధించాడు. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థిని ని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ , యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి , స్కూల్ హెచ్.ఎం. ఎన్. శ్రీనివాసరావు , కరాటే కోచ్ యస్. వెంకటేశ్వరరావు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు....

## సాయికి అభినందనలు



**రాజాం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్ కి మెంబర్ గా రాజాం నియోజకవర్గము నుండి నామినేట్ కాపాడిన రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ కు రాజాం స్వచ్ఛంద సంస్థల సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజాం మానవత కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, మానవత కోశాధికారి దామెర సీతా రమేష్ (రాజా )కళా క్రియేషన్ కన్వీనర్ గోకవలస కృష్ణమూర్తి నాయుడు, ఆర్యవైశ్య సేవా సంఘం నాయకులు సిమకుర్తి ప్రసాద్ , కొత్తా రమేష్ , కొల్లా పార్థసారథి , షిరిడి సాయిబాబా ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తా సాయి మాట్లాడుతూ రాజాం నియోజకవర్గ తరపున నేను ఒక ప్రతినిధిగా స్వర్ణాంధ్రపే 2047 మెంబర్ గా ఎన్నిక కాబడడం ఎంతో ఆనందంగా ఉందని, పి 4 లక్ష్యాలు సాధించడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. మరియు పి 4 మెంబర్ గా తనను ప్రతిపాదన చేసిన రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్ అవార్డు అందుకున్న రాజేశ్వరి

-ఘనంగా సన్మానించిన రెవిన్యూ ఇన్స్పెక్టర్ అవినాష్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్...



**విజయవాడ సెంట్రల్, ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఇందిరాగాంధీ స్టేడియం నందు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఎన్టిఆర్ జిల్లా విజయవాడ డివిజన్ కి సంబంధించి ఉత్తమ ఉద్యోగుల ఎంపికలో విజయవాడ సెంట్రల్ మండలం డిప్యూటీ తాహాసిల్దార్ అయినటువంటి మత్తె రాజేశ్వరి ప్రజలకి రెవిన్యూ సేవలో వారి విధి నిర్వహణ పట్ల బాధ్యతగా ఉన్నందున జిల్లా కలెక్టర్ లక్ష్మీశా చేతుల మీదగా ఉత్తమ ఉద్యోగి గా ప్రశంస పత్రం అందుకన్నారు.ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ మండలం డిప్యూటీ తహసీల్దార్ మత్తె రాజేశ్వరి ని మంగళవారం కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ అవినాష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ స్రవంతి మరియు జూనియర్ అసిస్టెంట్ మురళి తదితర స్టాఫ్ పెద్ద ఎత్తున పాల్గొనీ తమ డిప్యూటీ తాసిల్దాను అభినందించారు.



## టి జె పి యస్ కళాశాల కు అటానమస్ గుర్తింపు

**గుంటూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య, పోలిశెట్టి సోమసుందరం కళాశాల ఈ సంవత్సరం నుండి అటానమస్ ( స్వయం ప్రతిపత్తి) కళాశాల గా ఏర్పడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి తెలియచేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 2025 నుండి 2030 వరకు అటానమస్ స్టేటస్ ఉందే విధంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ( న్యూ ఢిల్లీ) వారు అను మతి ఇచ్చారని చెప్పారు.అటానమస్ వచ్చిన సందర్భంగా కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్, సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం మరియు కమిటీ సభ్యులు కళాశాల కు అటానమస్ వచ్చిన సందర్భంగా దీనికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియచేశారు.

## "తెలుగు తేజం" పురస్కారానికి గద్వాల సోమన్న ఎంపిక



**కర్నూలు, ఆగష్టు 19 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త బాలబంధు గద్వాల సోమన్న శ్రీశ్రీ కళావేదిక అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన "తెలుగు తేజం"పురస్కారం అందుకోనున్నారు. ఈ మేరకు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ ఆహ్వానం అందుకున్నారు. పల్నాడు జిల్లా, నరసరావుపేటలో ఆగస్టు 31న గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని,నిర్వహించే తెలుగు భాష సాహితీ సంబ రాల కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డు స్వీకరించ నున్నారు.అత్యల్ప కాల వ్యవధిలో 76 పుస్తకాలు ముద్రించి,పలు చోట్ల ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న కవి రవి గద్వాల సోమన్న విశేష కృషికిగాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులన్నారు. అవార్డు గ్రహీత గద్వాల సోమన్నను పాఠశాల హెడ్మాస్టర్ ఏ. జాన్సన్,తోటి ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు, విద్యార్థులు అభినందించారు.

## సాదాసీదాగా బస్సు ప్రయాణం చేసిన ఎమ్మెల్యే కొలికపుడి



**తిరువూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక ఎమ్మెల్యే కొలికిపుడి శ్రీనివాసరావు ఈరోజు తిరువూరు నుండి విజయవాడ వరకు ఆర్ టీసి ఉచిత బస్సు ప్రమాణం చేస్తున్న మహిళా ప్రయాణికుల స్పందన అడిగి తెలుసుకున్నారు ఒక్క సారి విజయవాడ వెళ్ళి రావాలి అంటే 240/- రూపాయలు ఖర్చు అవుతుందని మహిళా వ్యాపారస్థులు విజయవాడ వెళ్ళి వచ్చే వారికి , వైద్యం కోసం నెలకు పలుమార్లు విజయవాడ వెళ్ళే వారికి, కాలేజీ చదువులకోసం బస్సులలో తిరిగే వారికి చాలా లబ్ధి చేకూరుతుందని మహిళలు తెలిపారు. కంభంపాడు స్టేజి వద్ద ఒక మహిళా ప్రయాణికురాలు బస్సులో ఉన్నది ఎమ్మెల్యే అని తెలియక తన బియ్యం మూటను బస్ లో ఎక్కించడానికి సాయం చెయ్యమని కోరగా స్వయంగా ఎమ్మెల్యే బియ్యం మూటను కిందనుండి బస్సులో ఎక్కించారు,తిరువూరు నుండి విజయవాడ వరకు ప్రతి స్టేజ్ నందు బస్సు దిగి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ప్రయాణికులను దగ్గరుండి బస్సు ఎక్కించిన ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావు

## విష ప్రచారాలు ఆపాలి: జగన్‌కు మంత్రి నారాయణ సూచన

**(అమరావతి/విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని ఇకనైనా ఆపాలని రాష్ట్ర మంత్రి నారాయణ హితవు పలికారు. అమరావతి మునిగిపోతోందంటూ చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఆయన, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడవద్దని సూచించారు. కొండవీటి వాగు పరిసరాల్లో నీరు నిలిచిపోయిన నీరుకొండ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి, సమస్యకు గల కారణాలను మీడియాకు వివరించారు. పశ్చి మ బైపాస్ రహదారిపై వంతెన నిర్మాణ సమయంలో తొలగించిన మట్టి ని వాగు ప్రవాహానికి అడ్డంగా వదిలేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణ మని మంత్రి స్పష్టం చేశారు. "నిర్మాణ పనులు జరిగేటప్పుడు వర్షం పడితే గుంతల్లోకి నీళ్లు చేరడం సహజం. అంతమాత్రానికే ఐకానిక్ భవనాలు మునిగిపోయాయని ప్రచారం చేయడం సరికాదు" అని అన్నారు. కేవలం రెండు గ్రామాల పరిధిలోని పొలాల్లోకి మాత్రమే నీరు చేరిందని, మిగిలిన గ్రామాల్లో వర్షం పడిన కొద్ది గంటల్లోనే నీరు వెళ్లిపోయిందని తెలిపారు. కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకంగా ఉన్న మట్టిని తక్షణమే తొలగించాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వైసీపీ నేతలు ఇలాగే విష ప్రచారాలు కొనసాగిస్తే, వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు గెలిచిన 11 స్థానాలు కూడా దక్కవని నారాయణ హెచ్చరించారు.

## చంద్ర రాజేశ్వరరావు ఎన్సీఎల్ కాలనీ గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలి

### దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు





**పేట్ బషీరాబాద్ ఆగస్టు 19 (వార్తాప్రభ) :** జీడిమెట్ల పేట్ బషీరాబాద్ చంద్ర రాజేశ్వరరావు ఎన్సీఎల్ కాలనీ గుడిసె వాసుల కాలనీని దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు మంగళవారం సందర్శించారు. గుడిసె వాసులు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు 40 సంవత్సరాల నుండి దళిత కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని డ్రైనేజీ త్రాగునీరు మరుగుదొడ్లు లేక దురుగంధమైన పెద్ద కాలువ ఉండడం వల్ల అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారని, పట్టాలు వచ్చిన రాజకీయ నాయకులు దగ్గర పెట్టుకొని ఇవ్వడంలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి గుడిసెవాసులకు మౌలిక వసతులు కల్పించాలని, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని, దళిత సంక్షేమ సంఘం డాక్టర్ బుధాల అమర్ బాబు అన్నారు. గుడిసె వాసు వాసులకాలనీలో పాదయాత్ర నిర్వహించి భవన నిర్మాణ కార్మికుడు రాజు ప్రమాదంలో నడుము విరిగి ఇబ్బంది పడుతున్న రాజు ను పరమార్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, అయోధ్య, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సి.ఏం.సహాయనిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 60 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయించి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎన్టీఆర్ నగర్ వాసులు కుర్వ రంగన్న కు రూ.36,500/-, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్ కు రూ.25,000/-, 125 డివిజన్ గాజులరామారం వసూలు పి.నాగేష్ కు రూ.37,500/- సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజనల్ రైల్వే మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్ వర్మ..



**సికింద్రాబాద్, ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సంతోష్ కుమార్ వర్మ నేడు దక్షిణ మధ్య రైల్వే లోని హైదరాబాద్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు.. ఆయన 1995 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రైల్వేస్ సర్వీస్ ఆఫ్ స్టోర్స్ (ఐ.ఆర్.ఎస్.ఎస్.)కు చెందిన వారు. ఈ పదవి బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీలో జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. సంతోష్ కుమార్ వర్మ మదన్ మోహన్ మాలవ్య యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఎం.ఎం.యూ.టి) నుండి బి.ఈ (మెకానికల్) మరియు ఐ.ఐ.టి/కాన్పూర్ నుండి ఎం.టెక్ పూర్తి చేశారు. వారు సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సీనియర్ డి.ఎం.ఎం./నాగపూర్‌బీ సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్ (కోర్ )/ప్రయాగ్ రాజ్ లో డిప్యూటీ సి.ఎం.ఎం.బీ రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ స్టాండర్డైజేషన్ ఆర్గనైజేషన్ (ఆర్.డి.ఎస్.ఓ), లక్నో లో డైరెక్టర్/స్టోర్స్‌బీ నార్త్ వెస్ట్రన్ రైల్వే/అజ్మీర్ లో చీఫ్ మెటీరియల్స్ మేనేజర్‌బీ సౌత్ వెస్ట్రన్ రైల్వే లోని హుబ్లి డివిజన్ కు అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ మొదలైన వివిధహోదాలలో పనిచేశారు.

# ఎం ఈ ఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ఆందోళన



**కూకట్ పల్లి, ఆగస్ట్ 19(వార్తాప్రభ):** కూకట్ పల్లి, బాలానగర్ మండల విద్యాధికారుల(ఎం ఈ ఓ ) పంచాయతీ చిలికి చిలికి గాలివానగా మారింది. ఏకంగా మండల విద్యాధికారి కార్యాలయాన్ని తమ ఎం ఈ ఓ కు అప్పగించాలని కూకట్ పల్లి మండల ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కూకట్ పల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి పరిధిలోగల మండల విద్యాధి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కూకట్ పల్లి మండలం కు చెందిన మండల విద్యాధికారి కార్యాలయం లో గత కొంత కాలంగా బాలనగర్ ఎం ఈ ఓ తిష్ట వేశారు. దీంతో కూకట్ పల్లి ఎం ఈ ఓ కు కార్యాలయం లేకుండా పోయింది. కూకట్ పల్లి మండలానికి ఎం ఈ ఓ కార్యాలయం ఉండి కూడా లేనట్లే అయింది. కూకట్ పల్లి మండల పరిధిలోగల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉపాధ్యాయులకు అందించే బోధన సామాగ్రి, డిజిటల్ యంత్ర పరికరాలు పెట్టుకోవడానికి కార్యాలయం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెడికల్ బిల్స్ , రిటర్మెంట్ అయిన ఉపాధ్యాయుల సర్వీస్ బుక్స్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి ఎం ఈ ఓ కార్యాలయానికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చి ఎవరు అందుబాటులో లేకపోవడం తో డోర్ లాక్ అంటూ తిరిగి వెళ్లడం జరుగుతుందని ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా మండల విద్యాధికారి విద్యా వ్యవస్థకు సంబంధించిన ఏదైనా ఒక ప్రొసీడింగ్ తీయాలన్నా, మండల పరిధిలో విద్యా వ్యవస్థ పై ఏదైనా ఒక మీటింగ్ పెట్టాలన్న కనీసం కార్యాలయం లేకపోవడంతో ఉపాధ్యాయులు ,ఎం ఈ ఓ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కూకట్ పల్లి మండల పరిధిలో గల ఎం ఈ ఓ కార్యాలయమును కూకట్ పల్లి అధికారులకు అప్పగించాలని మండలం లో ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. అయినా ఎవరు స్పందించకపోవడం తో ఉపాధ్యాయులు తమ నిరసనను తెలియజేశారు. ఇకనైనా ఉన్నత అధికారులు బాలానగర్ లోని ఎం ఈ ఓ కార్యాలయానికి సదరు ఎం ఈ ఓ ను పంపించాలని డిమాండ్ చేశారు.

# సి.ఎన్.జీ. సబ్సిడీ స్కీం కింద 7 ఆటోలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**శేరిలింగంపల్లి,ఆగష్టు 19 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సీ ఎన్ జి సబ్సిడీ ఆటోల స్కీంలో భాగంగా మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని షంషీగూడ మరియు శ్రీనగర్ కాలనీల కు చెందిన లబ్ధిదారులకు ఏడు ఆటోలు మంజూరవడం జరిగినది.మంజూరైన ఆటోలను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా ప్రారంభించి,లబ్ధిదారులకు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సీ.ఎన్.జి సబ్సిడీ ఆటో ల స్కిమ్ కింద 7 మంది లబ్ధిదారులకు ఆటోలను అందించడం ఎంతో అభినందనీయమని,లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుందని,వారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుందని,ఆటో లు బాగా నడుపుకొని జీవితంలో పైకి రావాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఆటో లబ్ధిదారులు ఎం రాజు,తిరుపతి,శంకర్,రాంబాబు, దేవేందర్,రాజు,శివుడు వీరు షంషీగూడ శ్రీనగర్ కాలనీలో నివసిస్తారు ఈ ఏడు మందికి ప్రభుత్వం తరపున సిఎన్జి ఆటోలు మంజూరైనవి 2 లక్షల 40 వేల రూపాయలు సబ్సిడీ కింద మాఫీ అయినవి అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ సందర్భంగా ఈ ఏడు మంది ఆటో వాళ్ళు సీఎం రేవంత్ రెడ్డి కి మరియు పిఏసీ చైర్మన్ గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.పిఏసీ చైర్మన్ గాంధీ ఈ ఆటోలను ప్రారంభించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారెళ్ళ శ్రీనివాసరావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,పురెందర్ రెడ్డి, మల్లయ్య,పవన్ గౌడ్,కాజా,శ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్ప్యూట్ ల్యాండ్లపై జేసీబీల పడగ!!

- పోలీస్ పహారాలో భవనాల కూల్చివేత
- లబోదిబోమని మొత్తుకుంటున్న షాప్ నిర్వాహకులు
- కూల్చివేతల విషయంలో తగ్గేదేలే అంటున్న అధికారులు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 19 (వార్తాప్రభ ప్రతినిధి)** డిస్ప్యూట్ ల్యాండ్లపై జేసీబీల పడగ విప్పి బుసలు కొట్టడమే కాదు కూల్చి వేస్తున్నది. తాజాగా మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని వివాదాస్పద స్థలమైనటువంటి పోచమ్మ మైదాన్ లో గల నిర్మాణాలను భవనాలను 6 జేసీబీల సాయంతో కూల్చి వేస్తున్నారు. సుమారు 50కి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది పహారాలో కూల్చివేతల ప్రక్రియ కొనసాగుతున్నది. షాపులలో సామాన్లు ఉన్నప్పటికీ కూల్చివేతల పర్వం కొనసాగుతుండడంతో లబోదిబోమని మొత్తుకుంటున్నారు షాప్ నిర్వాహకులు. ఎలాగోలా సమయం ఇచ్చేసరికి కాస్తలో కాస్త వారి బాధకు ఉపశమనం కలిగినట్లు అయినది. కూల్చివేతల విషయంలో తగ్గేదేలే అంటున్నారు సంబంధిత అధికారులు. కూల్చివేతల పట్ల మరోసారి భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతుండడం కొసమెరుపు. అయితే మెజారిటీ ప్రజలు మాత్రం కూల్చివేతలు సబబే అనే భావన ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా వ్యక్తం చేస్తున్నారు.

# తీవ్ర వర్షాభావంతో వాహనదారులు అతలాకుతలం

*-రోడ్లపై నిలిచిన వర్షపు నీరు*

*-గుంతలు పడ్డ రహదారులు*





**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తుఫాన్ కారణంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి కొత్తగూడెం పట్టణ ప్రాంతవాసులు వాహనదారులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఉపాధ్యాయులు ఉద్యోగులు,కూలీ పనులకు వెళ్లే వారు అనేక ఇబ్బందుల పడుతున్నారుమంగళవారం కొత్తగూడెం పట్టణంలో భారీ వర్షం కురిసింది. పట్టణంలోని రోడ్లు పలు కాలనీలు, ప్రధాన రహదారులు జలమయమైనాయి. వర్షం కారణంగా నిత్య అవసరాలకు కోసం జనాలు అనేక ఇబ్బందులకు గురయ్యారు.ఈ వర్ష%శీ% తీవ్రతతో పలు రకాల పంటలు నీట మునగడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.పెరుగుతున్న ధరలకు వ్యవసాయదారుడు ఇబ్బందులు పడుతున్న నేటి రోజుల్లో ఇటువంటి వరదల వల్ల రైతులకు అధికంగానే నష్టం చేకూరుతుంది. ఈ భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొరలి జనాల రాకపోకలకు అనేక ఇబ్బందులు వాటిల్లాయి. పట్టణ ,గ్రామాల్లోని రోడ్డు మార్గాలు సైతం గుంతలు పడి నాయి. పలు రకాల వీధి వ్యాపారస్తులు సైతం ఈ వర్షాభావం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి..

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**నిర్మల్, ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లాలో కురుస్తున్న నిరంతర భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## పాఠశాలకు కలర్ ప్రింటర్ వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, వేపలగడ్డ గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కొప్పుల పోలిరెడ్డి, సామ్రాజ్యం దంపతుల జ్ఞాపకార్థం. వారి కుమారుడు కొప్పుల శ్రీనివాసరెడ్డి వేపలగడ్డ గ్రామ ప్రైమరీ పాఠశాలకు కలర్ ప్రింటర్ వితరణగా ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన ప్రింటర్ ఇవ్వడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యాసంబంధిత పత్రాలను ముద్రించుకోవడానికి, ఇతర అవసరాలకు ఉపయోగించుకోవడానికి వీలవుతుంది అని అన్నారుకొన్ని సందర్భాల్లో, పాఠశాలలకు ప్రింటర్లు వితరణ చేయడం వెనుక స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు లాంటివారు తమ సామాజిక బాధ్యతగా ముందుంటారని పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రింటర్ ని వితరణ ఇవ్వడం జరిగిందని అన్నారు గ్రామ ప్రజలు పలువురు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు

# మధుర క్షణాల జ్ఞాపిక ఫోటో!!

**ఫోటోగ్రఫీ అభిరుచి ప్రత్యేకం**

**శాశ్వత జ్ఞాపకాల చిత్రరూపం.. ఫోటోగ్రఫీ**

**ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలి**

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దెల్లి ప్రకాష్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 19 (వార్తాప్రభ ప్రతినిధి)** మధుర క్షణాల జ్ఞాపిక ఫోటో అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దెల్లి ప్రకాష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.....ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించడం ఒక మధురమైన అనుభూతి అని అన్నారు. శాశ్వత జ్ఞాపకాల చిత్రరూపం ఫోటోగ్రఫీ అని, ఫోటో గ్రాఫర్లందరూ ఐక్యంగా ఉండి ఆర్థికంగా ఎదగాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో భాస్కర్, మల్లేష్, ప్రసాద్, శ్యాంసుందర్, సురేందర్, రోజా రాణి, లావణ్య, రామకృష్ణ, రమేష్, రఘు, చంద్రకాంత్, రాంబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 (వార్తాప్రభ) :** గాజులరామారం లోని దేవేందర్ నగర్ లొ సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లొ గౌడ సంఘం అధ్యక్షులు గోపాల్ గౌడ్, బీజేపీ లీగల్ సెల్ శివానంద్, ప్రభాకర్ గౌడ్,బీజేపీ నాయకులు శ్రీధర్,ముద్దాపురం మాధన్ గౌడ్, జగదీశ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు వెండి రవి, ప్రధాన కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, కోశాధికారి రవి కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్య ప్రకాశ్ గౌడ్, కార్యనిర్వాహణ అధికారి మైసగోని బాలరాజ్ గౌడ్, ఆల్వాల్ ఉపేందర్ గౌడ్, సభ్యులు రమేష్ బాబు గౌడ్, శివరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రాజేష్ తో పాటు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## గుడివాడ విశాఖ గడబిడ

వైసీపీకి చెందిన మాజీ మంత్రి కీలక నేత గుడివాడ అమర్నాథ్ విశాఖ బంధాన్ని చాలా గట్టిగానే పెనవేసుకున్నారు. ఆయనకి అనకాపల్లి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినా విశాఖ రాజకీయాల్లోనే కనిపిస్తున్నారు. దాంతో గుడివాడ రాజకీయం పట్ల వైసీపీలోనే పెద్ద చర్చ సాగుతోంది. ఆయనకు వేరే జిల్లాని చూడమని బాధ్యతలు ఇస్తే ఆయన ఎంతసేపూ విశాఖ జిల్లానే పట్టుకుని ఉండడం పట్ల చర్చ అయితే పార్టీ లోపల సాగుతోంది.ఇక కేకే రాజు అని ఉత్తర నియోజకవర్గం వైసీపీ నేత ఉన్నారు. ఆయన 2019, 2024 ఎన్నికల్లో ఉత్తరం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. అయినా నిబద్ధత కలిగిన నేతగా జగన్ వద్ద పేరు తెచ్చుకున్నారు అంగబలం అర్థబలం ఉన్న వారు క్యాడర్ కి ఎక్కువ సమయం ఇస్తారు పార్టీని పట్టించుకుంటారు అన్న పేరు ఉంది దాంతో ఆయనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు జగన్ అప్పగించారు. అలా విశాఖ జిల్లా రాజు గారి రాజ్యంలోకి వెళ్ళిపోయింది.కేకే రాజు విశాఖ వైసీపీ అధ్యక్షుడు అయ్యాక జరిగిన విశాఖ స్థాయీ సంఘం ఎన్నికల్లో వైసీపీ ఒక సీటుని అనూహ్యంగా గెలుచుకుంది. దాంతో కొడిగట్టి పోతున్న పార్టీకి ఇది ప్రాణ వాయువుని అందించింది అని అంటున్నారు. పట్టుదలగా కేకే రాజు చేసిన పోరాటాలు వ్యూహాలు ఫలితంగానే ఇలా జరిగింది అని అంటున్నారు. దాంతో వైసీపీ హై కమాండ్ సైతం రాజు పనితీరు పట్ల ఖుషీగా ఉంది అని అంటున్నారు.ఇక గుడివాడ అమర్నాథ్ కి అనకాపల్లి వంటి జిల్లా బాధ్యతలు ఇచ్చినా ఆయన విశాఖ ఫోకస్ అయితే తగ్గలేదు అని అంటున్నారు. ఆయన మీడియా ముందుకు వచ్చి ప్రకటనలు భారీ స్థాయిలో ఇస్తారని ఆచరణలో మాత్రం ఆ దూకుడు పెద్దగా కనిపించదని విమర్శలు ఉన్నాయి. ఆయన విశాఖ వైసీపీకి పలు మార్లు ప్రెసిడెంట్ గా బాధ్యతలు చూసినా పార్టీ పెద్దగ ఎత్తిగిల్లలేదని కూడా అంటున్న వారూ ఉన్నారు ఇక ఆయనకు ఇచ్చిన జిల్లాలో వైసీపీ ఇబ్బందులు పడుతోందని అక్కడకు వెళ్ళి పోరాటం చేయాల్సి ఉందని అంటున్నారు.అయితే జగన్ వద్ద తమ నేతకు సాన్నిహిత్యం ఉందని గుడివాడ అనుచరులు చెప్పుకుంటున్నారు. ఆయన చూపు విశాఖలోని భీమిలీ సీటు మీద ఉందని అంటున్నారు. లేకపోతే విశాఖ ఉత్తరం నుంచి అయినా పోటీ చేయాలని చూస్తున్నారని చెబుతున్నారు. అందుకే ఆయన విశాఖ వదలడం లేదని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఒక జిల్లా ఇద్దరు అధ్యక్షులు అన్నట్లుగా వైసీపీ రాజకీయం అయితే సాగుతోందిట. చూడాలి మరి హైకమాండ్ ఏమి చేస్తుందో.

## పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలి

*కృష్ణా నది పరివాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తహసీల్దార్ సూచన*

*వరద ఉధృతిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్*



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** కృష్ణా నది పరివాహక ప్రాంత, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు కోరారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో వరద ఉధృతిని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, సీఐ ఎ.చంద్రశేఖర్ తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎగువున కురుస్తున్న భారీ వర్షాలు, జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పులిచింతల ప్రాజెక్టు నుంచి ఆరు లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. తీర ప్రాంత వాసులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తమ నివాసాలను ఖాళీ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందాలని కోరారు. ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్, ఏ కాలనీ ఆడిటోరియం, మూలపాడు జిల్లా పరిషత్ హై స్కూల్, కాచవరం కమ్యూనిటీ హాల్, షెడ్, కొండపల్లి జడ్పీ బాలుర హై స్కూల్ లో ఏర్పాటు చేసినట్లు వివరించారు. వరద ప్రభావం దృష్ట్యా ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు.

## గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ ఎలీషా కు సేవా అవార్డు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(వార్తా ప్రభ ప్రతినిధి):**గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ ఎలీషా కు సేవా ఆవార్డు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సేవా అవార్డు అందజేశారు. విజయవాడలోని కలెక్టర్ ఆఫీసు లో ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా హాజరయ్యారు. భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జరుపుకునే జాతీయ పండుగ. భారతదేశం 1947 లో బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, వేడుకలు నిర్వహిస్తారని, స్వాతంత్ర్య దినోత్సవం అనేది భారతదేశ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు, ఇది బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందడానికి చేసిన పోరాటాన్ని మరియు త్యాగాలను గుర్తు చేస్తుందని అన్నారు .ఈ సందర్భంగా కేతనకొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా జరిగిన ఎన్నో సామాజిక కార్యక్రమాలు, కరోనా సమయములో ఎంతోమందికి సహాయము అందించి, సామాజిక రంగంలో విశేష కృషి చేసిన గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషాను సన్మానించి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, పోలీసు అధికారులు,ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ





**విజయవాడ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బహుజన చక్రవర్తి స్వాతంత్ర్య సమరవీరులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"జన్మదినరోజు సందర్భంగా ఆయన విగ్రహం ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాకా వెంకటేశ్వరావుగౌడ్ ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, తిరువూరు నియోజక వర్గ గౌడ కల్లుగీత కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. తిరువూరు టౌన్ బైపాస్ రింగ్ లో తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన శక్తి మేరకు అబివృద్ధికోసం అండగా నిలిచే ఆదర్శప్రాయుడు విద్యావంతులు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా సినీనటుడుహీరో సుమన్ పాల్గొన్నారు. పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదినం ఆయన సందర్భంగా విగ్రహం ఆవిష్కరించడం జరుగింది. ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు తిరువూరు నియోజక వర్గం కల్లుగీత సొసైటీ ప్రెసిడెంట్ల , కార్మికులు పాల్గొని తమ ప్రయతమ నేతకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘ నాయకులు పంది వెంకట్రావు గౌడ్ (పెనుగొలను) శ్రీ శ్రీ శ్రీ శేషాచలం శ్రీ నివాసస్వామి దేవస్థానం ఛైర్మన్, తోట హరిబాబు గౌడ్ పెనుగొలను గ్రామ టీడీపీ ప్రెసిడెంట్, వట్టిబోయన రామకృష్ణ గౌడ్ కల్లుగీత సోసైటి ప్రెసిడెంట్, తోట ఏసు,బొలగాని వెంకటేశ్వరరావు గౌడ్, బొలగాని కోటేశ్వరరావు,పంది కృష్ణ, మ్మెటపోతుల లక్ష్మయ్య, వంగల నాగరాజు గౌడ్, మ్మెటపోతుల అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు ఎల్.ఓ.సి అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కార్యాలయంలో అందజేసిన టీడీపీ సీనియర్ నాయకులు కొణిజేటి రమేష్ , కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ 38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు సురభి బాలు చేతులు మీదుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మంగళవారం ఎల్ ఓ సి లు అందించారు.38 వ డివిజన్ , కుమ్మరిపాలెం ప్రాంతానికి చెందిన ములక లక్ష్మీ ( 60) కి మంజూరైన రూ 3 లక్షల 65 వేల ఎల్ .ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కొట్టేటి కోటయ్య వీధికి చెందిన ములక లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ ఆగస్టు 15న భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు భవాని హాస్పిటల్స్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ హాస్పిటల్ ఎంపీ డాక్టర్ దిలీప్ కుమార్ చికిత్సనందించి మెదడులో రక్తం గడ్డ కట్టిందని తనకు మరింత మెరుగైన వైద్యం అందించాలని ఎన్డీఏ కార్యాలయంలో ఎల్ .ఓ.సీ కొరకు దరఖాస్తు చేశారు మంజూరైన రూ 3 లక్షల 65 వేల ఎల్ .ఓ .సీ ను మంగళవారం టీడీపీ నాయకులు కొణిజేటి రమేష్,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు సురభి బాలుతో కలిసి బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరితగతిన ఎల్ .ఓ. సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నేతలు యేదుపాటి రామయ్య , పచ్చవ మల్లికార్జున, తారిఖ్ అజీజ్, బ్రహ్మ రెడ్డి, కాకర్ల సురేష్ సుజనా మిత్రా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 4 ఐ.సి.ఎ.ఆర్ ఆమోదం పొందిన ప్రైవేట్ వ్యవసాయ కళాశాలలు

● కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు స్థాపించాలన్న ప్రణాళికలు లేవు ● కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి వెల్లడి ● దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు , కళాశాలల పై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర ప్రభుత్వానికి కొత్త కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు విషయంపై ప్రస్తుతానికి ఎలాంటి ప్రణాళిక లేకపోయినా, ఇప్పటికే ఉన్న విశ్వవిద్యాలయాలకు నిధులు పెంచుతూ, పరిశోధన, బోధన రంగాలను బలోపేతం చేస్తోందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి వెల్లడించారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభలో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు , కళాశాలల ఏర్పాటు గురించి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా, ఆ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు స్థాపించే ప్రణాళికలు ప్రస్తుతం లేవని కేంద్ర మంత్రి భగీరథ్ చౌదరి స్పష్టం చేశారు. అలాగే ఏపీకి సంబంధించి మరో ముఖ్య విషయాన్ని వెల్లడించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐ సీ ఏ ఆర్) ఆమోదం పొందిన ప్రైవేట్ వ్యవసాయ కళాశాలలు దేశవ్యాప్తంగా 34 ఉన్నప్పటికీ, వాటిలో ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 4 మాత్రమే ఉన్నాయన్నారు.ప్రస్తుతం దేశంలో మూడు మాత్రమే కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు (మణిపూర్‌లోని ఇంఫాల్, బీహార్‌లోని పూసా, ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ) ఉన్నాయని ఆయన వివరించారు. ఈ విశ్వవిద్యాలయాలకు గత ఐదు సంవత్సరాల్లో రూ. 2,800 కోట్లకు పైగా నిధులు కేటాయించబడ్డాయని తెలిపారు.

# ప్రమాదకర హోర్డింగ్లను తొలగించండి

*విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు*






**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రమాదకర హోర్డింగ్లను తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గురునానక్ కాలనీ రోడ్, హెచ్ టీ లైన్ రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ సర్వీస్ రోడ్, రామవరప్పాడు బుడమేరు బ్రిడ్జి, బావాజీపేట ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకునేందుకు ప్రమాదకరమైన హోర్డింగ్ లను వెంటనే తొలగించాలని, ప్రతి హోర్డింగ్ నాణ్యత ప్రమాణాలతో ఉన్నాయా లేదా అని టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్ధారించుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణం జరుగుతున్న భవనాలలో నిలిచిపోయిన వర్షపు నీరును ఆ భవన యజమానులు తొలగించేటట్టు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు, వారి వల్ల ఎటువంటి ప్రమాదం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తుండాలని కమిషనర్ అన్నారు. హెచ్ టీ లైన్ రోడ్ వద్ద ఉన్న పంపుసెట్టును చూసి రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా నిలిపినందుకు ఇంజనీరింగ్ సిబ్బందిపై కమిషనర్ ఆగ్రహించారు. ఇంజనీరింగ్ అధికారులు పనులు చేపట్టినప్పుడు కచ్చితంగా నాణ్యత ప్రమాణాలతో పాటు హెచ్చరిక బోర్డులు పెట్టాలని ప్రతి కాంట్రాక్టర్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఎటువంటి ప్రమాదం ఇబ్బంది కలుగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. రామవరప్పాడు బుడమేరు బ్రిడ్జి నుండి బుడమేరు కాలువను డ్రోన్ సహాయంతో పరిశీలించారు. బుడమేరు ప్రవాహంలో ఎన్ని అడ్డంకులు ఉన్నాయో వాటిని తొలగించాలని నగర పరిధి కానప్పటికి, వ్యర్థాలు నిలిచిపోతున్నందున వాటి ప్రభావం నగరం పైన పడుతున్నందున గుర్రపు డెక్కులను, వ్యర్థాలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి బావాజీ పేట వద్ద గల అన్న క్యాంటీన్ పరిశీలించారు, రక్షణ ప్రమాణాల కోసం ఏర్పాటుచేసిన కంచెను చూసి అభినందించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్న క్యాంటీన్ ను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ, ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించాలని ఎటువంటి మరమతులున్న వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ )ను మంగళవారం, భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో 42 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు.42 వ డివిజన్ భవానిపురం కు చెందిన లక్కే మోహన్ రావు ( 60 ) ప్రమాదవశాత్తు గాయపడగా మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతడికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఎల్ .ఓ. సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.. మంజూరైన రూ 4 లక్షల 26 వేలను ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్. ఓ సీ .ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు, పచ్చవ మల్లికార్జున, మంగళపురి మహేష్,బ్రహ్మారెడ్డి, తారిక్ అజీజ్ , కాకర్ల సురేష్, సుజనా మిత్రా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ఇంద్రకీలాద్రి ఉచిత వైద్యశాల పనితీరుపై పర్యవేక్షణ





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణపై పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ.వో. వి.కె. శీనా నాయక్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సి.హెచ్. రంగా రావు మంగళవారం ఇంద్రకీలాద్రి కొండ పై దేవస్థానము లో ఉన్న ఉచిత వైద్యశాల పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా, మెడికల్ ప్రాక్టీషనర్ కనక రావు మరియు నర్సింగ్ సిబ్బంది వైద్యశాల రోజువారీ కార్యకలాపాలను వివరించారు. దేవాలయం సందర్శించే భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం,భక్తులకు ఉత్తమమైన సేవలను అందించడానికి ఈ వైద్య కేంద్రం సేవలు అందించబడుతున్నాయని తెలియజేసారు. ఆలయం భక్తులకు ఉచిత దర్శనం, ప్రసాదం, అన్నదానం (ఉచిత భోజనం), సమాచార కేంద్రాలు, క్లోక్ రూమ్‌లు మరియు తలనీలాలు సమర్పించే సౌకర్యాలు మరియు ఇతర సేవలను ఈ.వో. వి.కె. సీనా నాయక్ ఆదేశాల మేరకు ఆలయ నిర్వహణ భక్తులకు అందించే సేవలను మెరుగుపరచడానికి కృషి చేస్తోంది.

## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన మచిలీపట్నం సంఘం నాయకులు.



**మచిలీపట్నం ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతనంగా బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా బుచ్చి రాంప్రసాద్ ను నియమించిన సందర్భంగా మంగళవారం మచిలీపట్నం బ్రాహ్మణ సంఘం నాయకులు మంగళగిరి లోనితెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా వైసిపి పాలనలో బ్రాహ్మణ కార్పొరేషన్ ను గత వైసిపి పాలకులు నిర్వీర్యం చేశారని బుచ్చి రాంప్రసాద్ కు మచిలీపట్నం బ్రాహ్మణ సంఘం నాయకులు, పి. వి. ఫణి కుమార్, లొల్ల కుటుంబ శాస్త్రి, వేమూరి సాయి, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, తంగిరాల మిధున వ్యాస్ లు వివరించారు. గత టిడిపి పాలనలో పేద బ్రాహ్మణ విద్యార్థులు విదేశాలు వెళ్లి చదువుకునేందుకు ఆర్థిక సహాయం అందించారని, పేద బ్రాహ్మణులు చనిపోతే మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇచ్చేవారని, వేద విద్యను ప్రోత్సహించే విధంగా వేద విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు ఇచ్చేవారన్నారు, మరలా ఆ పథకాలన్నీ పున ప్రారంభించాలని బుచ్చి రాంప్రసాద్ కు మచిలీపట్నం బ్రాహ్మణ సంఘం నాయకులువిజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కష్టపడిన బ్రాహ్మణ సంఘాల నాయకులకు తగిన గుర్తింపు నివ్వాలని బుచ్చి రాంప్రసాద్ కు విజ్ఞప్తి చేశారు.బ్రాహ్మణ కార్పొరేషన్ కు అనుబంధంగా ఉన్న కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా నిరుపేద బ్రాహ్మణులకు రుణాలు ఇప్పించి పేద బ్రాహ్మణులు వ్యాపారం చేసుకునే విధంగా ఆదుకోవాలని బుచ్చిరాం ప్రసాదను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన జీవో ప్రకారం రాష్ట్రంలోని ఎండోమెంట్ దేవాలయాల్లో బ్రాహ్మణులకు ప్రాధాన్యతను ఇచ్చేలా కృషి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బుచ్చి రాంప్రసాద్ కుసూచించారు. మచిలీపట్నం బ్రాహ్మణ సంఘం నాయకులతో సమస్యలు ఉన్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ, బ్రాహ్మణులందరూ ఐక్యతతో ముందుకు వెళుతూ హక్కులు సాధించుకోవాలని సూచించారు అని తెలిపారు.

# ప్రకాశం బ్యారేజీ కృష్ణానదికి వరద ప్రవాహం పై అప్రమత్తంగా ఉండాలి- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.

**మచిలీపట్నం ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణానదికి వరద ప్రవాహం ఉధృతంగా ఉన్నందున అధికారులందరూ వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉండి అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు.మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వారి వాహనం నుండే నాగాయలంకకు వెళుతూ వరద పరిస్థితులపై జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 4.35 లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణ నదికి వదిలారన్నారు. జిల్లాలో కృష్ణా నది పరివాహ ప్రాంతం ముఖ్యంగా తోట్లవల్లూరు, పెనమలూరు, కోడూరు, నాగాయలంక తదితర మండలాలు, బుడమేరు పరివాహక ప్రాంతం లోని మండలాల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా వారి ప్రధాన కార్య స్థానంలో అందుబాటులో అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని గమనించుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు నియంత్రణకు వచ్చేంతవరకు ఎవరికి ఎటువంటి సెలవులు ఉండవని స్పష్టం చేశారు.ముఖ్యంగా వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, జలవనరులు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు, సచివాలయ సిబ్బంది అందరూ వరద ఉధృతి తగ్గేంతవరకు వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు. వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు పైస్థాయి అధికారులకు చేరవేయాలన్నారు. వరద నీరు 6 లక్షల క్యూసెక్కులకు దాటితే లంక గ్రామాల్లోని ప్రజలను తప్పనిసరిగా సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలన్నారు. ఇందుకోసం అవసరమైన పడవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పడవలను అవసరమైన ప్రదేశాలకు చేరవేయడానికి కావలసిన ట్రక్కులను, క్రేన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా తోట్ల వల్లూరు మండలంలో వరద ఉధృతంగా ఉన్నందున, అందుబాటులో ఉన్న 17 పడవలను



ఈరోజు సాయంత్రమే ఆయా ప్రాంతాలకు తరలించాలన్నారు. గర్భవతులు, బాలింతలు, డయాలసిస్ రోగులను చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ముందుగానే సురక్షిత ప్రాంతాలకు చేరవేయాలన్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు కావలసిన ఆహారము, మంచినీరు, వైద్య శిబిరం తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. గత సంవత్సరం వరదల సందర్భంగా లంక గ్రామాల్లో పశువులను వదిలి రావడానికి ప్రజలు అంగీకరించక అక్కడనే ఉండిపోయారన్నారు. ఈసారి మాత్రం పశువులను కూడా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.గత సంవత్సరం వచ్చిన వరదల సమయంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది చాలా బాగా పనిచేశారని అదే స్ఫూర్తితో ఈసారి కూడా చాలా జాగ్రత్తగా సమన్వయంతో పని చేయాలన్నారు. లైఫ్ జాకెట్లు కలెక్టరేట్లో అందుబాటులో ఉన్నాయని వాటిని పోలీస్ శాఖ వారు తీసుకొని అవసరమైనచోట్ల వినియోగించాలన్నారు. లంక గ్రామాల్లో ఈ -పంట నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వరదల వలన పంట దెబ్బతింటే నష్టం అంచనాలు తయారు చేసేటప్పుడు ఇబ్బంది అవుతుందన్నారు.పునరావాస కేంద్రాల్లో ఆహారము, మంచినీరు నమూనాలను సేకరించి సరిగా ఉన్నాయా లేదా సంబంధిత ఆహార తనిఖీ అధికారులు పరీక్షించాలన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ రాత్రి సమయంలో వరద నీటి పరిస్థితి ఎలా ఉందో తెలియక కాజ్ వేలుదాటేందుకు కొందరు ప్రజలు ప్రయత్నిస్తుంటారని అక్కడ తప్పనిసరిగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. విపత్తు సహాయక బృందాన్ని జిల్లాకు రప్పించుకొని సిద్ధంగా ఉంచాలన్నారు. జల వనరుల శాఖ ఎస్ ఈ మోహన్ రావు మాట్లాడుతూ పులిచింతల ప్రాజెక్టునుండి 3.96 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహము ప్రకాశం బ్యారేజ్ కి విడుదల చేస్తున్నారని, ప్రకాశం బ్యారేజీ లోకి 4.26 లక్షల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం ఉందన్నారు. వరద ప్రవాహం 5.66 లక్షల క్యూసెక్కులకు చేరుకుంటే రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేస్తామన్నారు. కరకట్ట పైన , అవసరమైన అన్నిచోట్ల ఇసుక మూటలను సిద్ధంగా ఉంచామని జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ గూగుల్ మీట్ లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, జిల్లా అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, కాకాని నగర్ పరిసర ప్రాంతాలు ఇటీవల వరద ముంపుకు గురైన నేపథ్యంలో, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం ప్రాంతాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే , వరద ముంపు కారణంగా దెబ్బతిన్న పైప్‌లైన్లను యుద్ధప్రాతిపదికన రెండు రోజుల్లో పునర్నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే, రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వరద ముప్పు ఉంటే వెంటనే ఇతర సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, సహాయం అందిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ తులసి కృష్ణారావు, నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, నకిరకంటి వెంకట్, పూసల పుల్లారావు, యామర్తి బోస్ యాదవ్, గింజుపల్లి కృష్ణ, గడ్డం రాంబాబు యాదవ్, కొత్త నాగరాజు తదితరులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ పోస్టు మాస్టర్ లేకుంటే.. పోస్టాపీసులో కొన్ని సర్వీసులు రద్దేనా....?

### ప్రత్యామ్నాయ మార్గాలను విస్మరించిన ఉన్నత స్థాయి అధికారులు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో ఓ పోస్టాపీసులో సబ్ పోస్ట్ మాస్టర్ లేకుంటే కొన్ని సర్వీసులు రద్దు చేయడంపై వినియోగదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. చిట్టినగర్ కుండల మార్కెట్ సమీపంలో ఉన్న చిట్టినగర్ పోస్టాపీసులో సుమారు పది రోజులుగా పార్సిల్ సర్వీసు, స్పీడ్ పోస్టు, రిజిస్టర్ పోస్టు సర్వీసులు అనాధికారికంగా ఆపేశారు. దాంతో వినియోగదారులు కాళేశ్వరరావు మార్కెట్ సెంటర్ లోని హెడ్ పోస్టాపీసు కు పరుగులు తీయ్యాల్సి వస్తుంది. ఇక్కడ సబ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాము అనే వ్యక్తి విధినిర్వహణలో భాగంగా ట్రయనింగ్ కోసం ఈ నెల 9 నుండి వేరే చోటకు వెళ్లారు. ఆయన రెండు వారాలు పాటుగా అందుబాటులో వుండరు.కాగా ఆయనకు బదులుగా వేరే వ్యక్తి కి ఆ భాద్యతలు అప్పగించారు. ఐతే ట్రయనింగ్ కోసం వెళ్లిన రాము ఐడి మార్చి కొత్తగా భాద్యతలు చేపట్టిన మరో వ్యక్తికి సాంకేతిక ఇబ్బందుల లేకుండా మరో ఐడి క్రియేట్ చేయకుండా ఆయనకు విధులు కేటాయించారు. దాంతో పోస్టాపీసులో పార్శిల్ సర్వీసులు,ఆలాగే స్పీడ్ పోస్టు, రిజిస్టర్ పోస్టు సర్వీసులు స్తంభించాయి. ఇకనైనా కొత్త వ్యక్తికి కొత్త ఐడి క్రియేట్ చేసి ప్రస్తుతం ఆగిపోయిన సేవలు పునరుద్ధరణ చేయాలని వినియోగదారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డిప్లమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానము

**తిరుపతి ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఎస్ వి వైద్య కళాశాలలో రెండు సంవత్సరముల కాలవ్యవధి పారామెడికల్ ( అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు మంగళవారము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (2025-2026), అకాడమిక్ ఇయర్ గాను పారామెడికల్ , అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు రెండు సంవత్సరముల ఇంటర్మీడియట్ బై.పీ.సీ.లో ఉత్తీర్ణులైన, ఎం.పీ.సీ.లో కూడా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ డిప్లమా కోర్సులకు అర్హులన్నారు. అర్హులైన తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లా, మరియు నెల్లూరు జిల్లా లోని విద్యార్థిని విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది.ఈ రెండు సంవత్సరముల కాలవ్యవధి డిప్లమా కోర్సులు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ స్టేట్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ విజయవాడ, వారి ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.కోర్సు ల దరఖాస్తులు కొరకు ఈ క్రింది వెబ్ సైట్ నందు పొందవలెను. డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. ఏపిపిఎంబి. సీవో. ఇన్ లో దరఖాస్తును డౌన్లోడ్ చేసుకునవలెను. పూర్తిచేసిన దరఖాస్తులను ఆఖరి తేదీ 08.09. 2025 సాయంత్రం(05) ఐదు గంటల్లోపు రూపాయలు ?:100, చెల్లించి, ఎస్ వి వైద్య కళాశాల పారామెడికల్ విభాగము నందు నమోదు చేసుకొనవలెనన్నారు.

# బందరు హార్బర్‌కు నరసింహారావు పేరు పెట్టి గౌరవించుకుంటాం

### బందరు అభివృద్ధితో ఆయనకు ఘన నివాళి అర్పిస్తాం
### నరసింహారావుగారి స్ఫూర్తితో పని చేస్తామన్న మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రమనం నమ్ముకున్న నాయకుడు నడకుదిటి నరసింహారావు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు 74వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. నడకుదిటి నరసింహారావు శ్రమను నమ్ముకున్నారు. నీతి నిజాయితీలతో జీవితాంతం బ్రతికారు. వారి జీవితం తెరచిన పుస్తకం లాంటిది. బందరు నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మార్చిన ఘనత నరసింహారావుగారికే దక్కుతుంది. ఎలాంటి రోడ్డు రవాణా సదుపాయాలు గానీ, కమ్యూనికేషన్ సదుపాయాలు గానీ లేని సమయంలోనే ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించారు. గరాల దిబ్బకు బ్రిడ్జినిర్మాణం, రోడ్ల నిర్మాణం, పల్లెతుమ్మలపాలెం పోలాటితిప్పలో ఉప్పు పరిశ్రమ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి కల్పించారు. బందరు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది కూడా ఆయనే. అందుకే ఆయన కష్టానికి గుర్తుగా.. బందరు హార్బర్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేసి హార్బర్‌కు ఆయన పేరు పెట్టుకుని గౌరవించుకుంటాం. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బీసీలకు చేసిన కృషికి చిహ్నంగా బందరులో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించబోతున్నాం. ఎన్ని కష్టాలొచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. నరసింహారావుగారు చూపిన అడుగు జాడల్లోనే నడుస్తాం. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయనే మాకు స్ఫూర్తి ప్రధాత అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు , కొనకళ్ల జగన్నాధరావు , డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అందురాలుని పరిశీలించండి... పింఛను తీయొద్దు

**● 18 సంవత్సరాల నుంచి 30 రూపాయల నుండి పెన్షన్ తీసుకుంటున్నా ● పెన్షన్ తొలగిస్తున్నట్లు ఇచ్చిన నోటీసుపై ఆవేదన ● ఎంపీడీవో కి వినతి పత్రం అందజేస్తున్న....ఓబులమ్మ**



**చేజర్ల ఆగస్టు 19 (వార్తాప్రభ)** ఆమె పేరు అచ్చాల ఓబులమ్మ. ఆమెది నెల్లూరు జిల్లా చేజర్ల మండలం తూర్పు పల్లి గ్రామం. ఆమెకు పుట్టుకతోనే రెండు కన్నులలో ఒక కన్ను పూర్తిగా కనపడదు.ఆమెకు గత 18 సంవత్సరాల నుండి గత ప్రభుత్వాలు 30 రూపాయల పింఛను నుండి ఈరోజు వరకు ప్రభుత్వం నుండి పింఛను తీసుకోవడం జరుగుతుంది. గత 18 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆమెకు 40 శాతం పూర్తిగా కన్ను కనపడదని సర్టిఫికెట్ జారీ చేయడం జరిగింది.ప్రభుత్వాలు వెరిఫికేషన్ చేసి నిర్ధారణ గావించి గతంలో సర్టిఫికెట్ జారీ చేయడం జరిగినది.అయితే ఇటీవల వికలాంగులకు ప్రతి ఒక్కరికి తిరిగి పింఛన్లు పునః పరిశీలనలో భాగంగా ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రిలో వికలాంగులకు సదరం టెస్టు చేయడం జరిగినది.అయితే సంబంధిత వైద్యాధికారులు సరిగా మమ్మల్ని పరిశీలించలేదని అచ్చాల ఓబులమ్మ మరియు అదే గ్రామానికి చెందిన కోడూరు వరలక్ష్మి తెలిపారు.తూరుపల్లి సచివాలయం సిబ్బంది ఆమెకు రాబోయే నెల నుండి పింఛను తొలగిస్తున్నట్లు ఈరోజు నోటీస్ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.ఇదేమిటని ప్రశ్నించగా మాకు ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం మేము మీకు ఈ నోటీసు ఇస్తున్నామని వారు తెలిపారు. ఇదే విషయంపై చేజర్ల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అమర్ ను కలిసి గతంలో 30 రూపాయల నుండి పింఛను తీసుకుంటున్నామని ఈరోజు మాకు ఈ నోటీసు అందడంపై చాలా ఆవేదన వ్యక్తపరిచారు. రెండు కన్నులలో కుడి కన్ను పూర్తిగా కంటి చూపు కనపడక పోగా ఎడమ కన్ను కూడా పూర్తిగా మసకబారిపోయిందని ప్రస్తుతం 55 సంవత్సరాలు ఉన్న మాకు ఇలా పెన్షన్ తీసేయడం దారుణమని అన్నారు.పునః పరిశీలన చేసి మా పింఛన్లు మాకు యధావిధిగా వచ్చేటట్లు చూడాలని అర్జీపూర్వకంగా వినతి పత్రం అందజేయడం జరిగినది.

# విజయవాడలో వర్షం అగుతుందేమో గానీ పోలీసులు కేసుల వేటకు తెరుపులేదు

### ఎడాపెడా వెంటాడుతూ జరిమానాల వరద వెల్లువ



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో వర్షం అగుతుందేమో గాని పోలీసులు ఎడాపెడా కేసుల జరిమానాల వరద వెల్లువకు తెరుపులేదు. వర్షం ఆగిందని ద్విచక్ర వాహన చోదకులు నిత్యావసర సరుకుల కోసం లేదా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో బయటకు వస్తే చాలు మబ్బులు లేని వానలా.. ఉరుములు లేని పిడుగుల్లా పోలీసులు ప్రత్యక్ష మవుతున్నారు. శాంతి భద్రతల విభాగం పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు వరదల్లో చేపల వేటకు జాలరి వేటాడుతున్న తీరులో వాహనాలు చోదకులను వేటాడి పట్టుకొని జరిమానాలు విధించడంతో వాహనాల చోదకులు విలవిల్లాడుతున్నారు. హెల్మెట్ లేదని, లైసెన్సు లేదని,పొల్యూషన్ సర్టిఫికేట్ లేదని, ఇన్స్యూరెన్స్ లేదని, ఇలా ఏదోఒకటి కారణాలు చూపించి జరిమానా విధించిడంతో ప్రజలు విసుగెత్తి చాటుగా బండ బూతులు తిట్టుకొంటున్నారు. పోలీసులు మాత్రం ఆ తిట్టులే దీవెనలు గా భావిస్తున్నారు పాపం....ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇంట్లో నిత్యావసర సరుకుల, లేదా ఔషధాల కోసమో బయటకు వచ్చిన వారికి జోరుగా వర్షాలు పడుతున్న తరుణంలో నైనా కాస్త వూరట కలిగేలా వెసులుబాటు ఇవ్వాలని ద్విచక్ర వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కృష్ణా నది వరద పరిస్థితి పరిశీలించిన ఆర్ డి ఓ



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె బాలకృష్ణ జగ్గయ్యపేట మండలంలోని రావిరాల గ్రామములో కృష్ణా నదిని పరిశీలించారు. ప్రస్తుత వరద పరిస్థితులను సమీక్షిస్తూ, గత సంవత్సరము సంభవించిన వరదల సందర్భములో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై స్థానికులతో ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆర్డీవో తహసీల్దార్ మరియు ఎంపీడీవోలకు అవసరమైన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయుటకు, అవసరమైన సదుపాయాలను కల్పించుటకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయవలసిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా సూచించారు.

## మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు ఓపి సేవలు- ఆశాలత.



**మచిలీపట్నం ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆంకాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత క్యాన్సర్ చికిత్సను అందిస్తున్నామని మంగళవారం ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ ఆశాలత తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ ఓపి విభాగాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం, గురువారం క్యాన్సర్ రోగులకు ఉచితంగా ఓపి నిర్వహిస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను వేధిస్తున్న ప్రాణాంతకర వ్యాధులలో క్యాన్సర్ అతి ముఖ్యమైనదని దీనిని ముందుగానే గుర్తించి చికిత్స పొంది ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకోవచ్చు అని అన్నారు. క్యాన్సర్ ముందుగానే గుర్తిస్తే నయం చేయడం సోలభమని అన్నారు. క్యాన్సర్ వ్యాధితో అనేకమంది మహిళలు బాధపడుతూ దూర ప్రాంతాలకు వెళ్ళి చికిత్స పొందుతున్నారని ఇప్పుడు మన మచిలీపట్నంలో క్యాన్సర్ విభాగం ను ఏర్పాటు చేశామని, క్యాన్సర్ చికిత్సకు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో అందిస్తున్నామని అన్నారు. క్యాన్సర్ రోగులకు ఎన్టీఆర్ వైద్య సదుపాయం సౌకర్యం అందిస్తున్నామన్నారు. క్యాన్సర్ బారిన పడిన మహిళలలు, రోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెంట్ శ్రీనివాస్, నాయక్, వైద్యశాల ఆర్ ఎం ఓ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**చేజర్ల ఆగస్టు 19 (వార్తాప్రభ)** మండలంలోని పెరుమాళ్ళపాడు పాతపాడు గ్రామాలలో మంగళవారం నిర్వహించడం జరిగింది.పంట వేసిన రైతులు తప్పనిసరిగా ఈపంట నమోదు చేయించుకోవాలి అని మండల వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతు ఖాతాలో రు 7.వేలు జమ చేసినారు. అయితే కొందరి కి డబ్బులు పడలేదు. డబ్బులు రాని వారు ఆగస్టు 20 లో రైతు సేవకేంద్ర లో అర్జీలు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది.ఈ కేవైసీ చేయనివారు.అప్లికేషన్ రిజెక్ట్ అయినా వారు దరఖాస్తు చేసుకోచ్చునని.ఈ కార్యక్రమం లు మమతా మాధురి మరియు రైతులు పాల్గొన్నారు.

## జ్ఞాపకాలకి సజీవ సాక్ష్యం




**పోదూరు:ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఫ్రీగా ఉండండి...ముఖం కొంచెం పైకెత్తండి...స్టడీ...స్మైల్... ఓ స్టాండ్, ఓ నల్ల దుప్పటి, ఓ కెమేరా.ఇంత హడావిడి ఏంటో... అర్థమైంది కదూ...ఫోటో కోసమే!జ్ఞాపకాలకి గుర్తుగా సజీవంగా ఉండేవి ఫోటోలు. ఫోటో ప్రోసెస్1837లో లూయిస్ డగ్గర్, జోసెఫ్ నైస్ ఫోర్ అనే ఫ్రెంచ్ దేశస్థులు ఇన్వెన్షన్ చేశారు. ఈరెండు శతాబ్దాలలో ఫోటోగ్రఫీ విధానమే మారిపోయింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2010 ఆగస్ట్19న అంటే ఈరోజే మొదలైంది. ఫోటోగ్రఫీ ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తోంది. ప్రతిభావంతులైన ప్రతిభగల ఫోటోగ్రాఫర్ లకి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోందని సూర్య కుమార్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం పోడూరు మండలం చింతలగరువు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ సేకరించిన కెమేరాలను పాఠశాలలో ప్రదర్శించి, ఫోటోగ్రఫీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుందరయ్య కరకట్ట గండ్లు పూడ్చాలి



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ఖా జీమాన్యం సుందరయ్య కంకట్ట గండ్లు పూడ్చాలని సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఇబ్రహీంపట్నం ఖాజీమాన్యం సుందరయ్య కరకట్ట గండ్లు పడటంతో ఖాజమాన్యం ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారని ఎమ్మార్వో ,మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ , 15 వ వార్డు కౌన్సిలర్ తక్షణమే స్పందించి గండ్లు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రేపు సాయంత్రం ఖాజీమాన్యం సుందరయ్య కరకట్ట ప్రజల్ని సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# గణేష్ విగ్రహాల తరలింపులో మరియు మండపాల్లో విద్యుత్ పట్ల అప్రమత్తంగా వుండండి - సీఎండీ ముషారఫ్ ఫరూఖి

**హైదరాబాద్, ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వినాయక చవితి పండుగ సందర్భముగా, గణేష్ విగ్రహాల తరలింపులో, గణేష్ మండపాల వద్ద విద్యుత్ సరఫరా పట్ల అప్రమత్తంగా ఉండాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖి మండప నిర్వాహకులను, సాధారణ ప్రజలను కోరారు.నిన్న (సోమవారం) రామాంత పూర్ లో గాని ఈ రోజు (మంగళ వారం) బండ్లగూడ లో గణేష్ విగ్రహ తరలింపులో మరియు అంబర్ పెట్ లో గణేష్ మండపం వద్ద జరిగిన విషాదకర ఘటనల్లో విద్యుత్ షాక్ కు గురై పలువురు మరణించడం చాలా బాధాకరమైన విషయమని, అయితే ఈ మూడు సంఘటనల్లోనూ విద్యుత్ శాఖ పరంగా ఎలాంటి నిర్లక్ష్యం లేకున్నను, ఇతర కారణాల వలన ప్రాణ నష్టం జరిగిందన్నారు. మంగళవారం, బండ్ల గూడ లో గణేష్ విగ్రహ తరలింపులో ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన సీఎండీ ప్రమాద తీరుని అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 27 న వినాయక చవితి పండుగ సందర్భముగా గణేష్ విగ్రహాల తరలింపు మమ్మురంగా జరుగుతుందని విద్యుత్ అధికారులు అప్రమమతంగా ఉండాలని విగ్రహాలు తరలించే రహదారుల్లో విద్యుత్ నెట్వర్క్ పరంగా ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ నగరం లో ఇప్పటికే ప్రమాదకరంగా వున్న ఎల్ టి / 11 కేవీ నెట్వర్క్ లోని ఓవర్ హెడ్ లైన్ల స్థానంలో ఏపీ కేబుల్ ఏర్పాటు చేసే కార్యక్రమం మమ్మురంగా సాగుతున్నదన్నారు. దీనికి తోడు ఉప ముఖ్య మంత్రి



ఆదేశానుసారం విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరం గా వేలాడుతున్న కేబుల్స్ తొలగింపుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.సామాన్య ప్రజలు, భక్తులు మరియు మండప నిర్వాహకులు మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని కోరారు.

**విగ్రహాల తరలింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...** 1. విగ్రహాల ఎత్తుని బట్టి రూట్ ని నిర్ణయించుకోవాలి. ఒక వేళా ఎక్కడైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి 2. విద్యుత్ లైన్ల నుండి కనీసం రెండు అడుగుల దూరం పాటించాలి. లైన్ లో ప్రవహించే విద్యుత్ సరఫరా ప్రభావం / ఇండక్షన్ ఉంటుంది 3. క్రేన్ లు, ట్రక్స్ మరియు ఎత్తైన మెటల్ విగ్రహాల తరలింపులో మరింత అప్రమత్తంగా ఉండాలి 4. మెటల్ ఫ్రేమ్ లతో కూడిన డెకొరేషన్ లను వీలైనంత మేరకు తగ్గించాలి.

**మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** 1. మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం సామాన్యులు స్తంభాలు ఎక్కరాదు. సంస్థ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ పొందగలరు. 2. ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన ప్రామాణిక విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలి. ఎలాంటి జాయింట్ వైర్లు వాడరాదు. తగినంత కెపాసిటీ కలిగిన ఎం సి బి తప్పనిసరిగా వాడాలి. ఇది విద్యుత్ ప్రమాదాల నుండి రక్షణ ఇస్తుంది.3. మండపాల్లో విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. విద్యుత్ వైర్లు/ పోల్స్ మరియు ఇతర ప్రమాదకర విద్యుత్ పరికరాల నుండి పిల్లల్ని దూరంగా ఉంచండి. 4. ఒక వేళ ఎవరికైనా విద్యుత్ షాక్ తగిలితే వారికి వెంటనే వైద్య సహాయం అందించి, ఆ ప్రమాదం గురించి దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియజేయగలరు. 5.విద్యుత్ వైరింగ్ లో ఎక్కడైనా లీకేజ్ ఉంటే, వర్షాలు కురిసినప్పుడు తేమ వలన షాక్ కలిగే అవకాశమున్నది. కనుక మండప నిర్వాహకులు ప్రతి రోజు తప్పనిసరిగా వైరింగ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి.విద్యుత్ లైన్స్ ఎక్కడైనా తెగి పడ్డా, మరియు ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే 1912 కు గాని సమీప ఫ్యూజ్ ఆఫ్ కాల్ కు కాల్ చేసి విద్యుత్ సిబ్బందికి తెలియజేయగలరని సీఎండీ తెలిపారు.

# అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఎన్నిక

**రాష్ట్రంలోని వక్ఫ్ బోర్డ్, హజ్ కమిటీ, ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడెమీ, మైనారిటీలకు సంబంధించిన ప్రతి కమిటీలలో కీలక పాత్ర పోషించనున్న స్టీరింగ్ కమిటీ**

**త్వరలో ముస్లిం మైనార్టీ సమస్యలపై ముఖ్యమంత్రిని కలవనున్న స్టీరింగ్ కమిటీ**



**విజయవాడ,ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో సయ్యద్ సలీం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రంలోని ప్రాంతాల నుండి ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ లో మచిలీ పట్టణం కు చెందిన మత గురువులు రఫీక్ ఆలం,విజయవాడ నుండి మత గురువులు అబ్దుల్ ముస్తఫా, భవానీపురం కు చెందిన మత గురువులు గోహార్ ఆలం,గుంటూరు నుండి మత గురువులు అపసర్జమ,చీరాల నుంచి మత గురువులు ముఫ్తి హబీబుల్లా, కాకినాడ నుంచి మత గురువులు గౌస్ మొహిద్దీన్, కొండపల్లి సూఫీ మత గురువులు అల్తాఫ్ రజా సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు అల్తాఫ్ బాబా మాట్లాడుతూ ఇకనుండి రాష్ట్రంలో జరిగే వక్ఫ్ బోర్డు, హజ్ కమిటీ, ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడెమీ, మైనారిటీలకు సంబంధించిన ప్రతి కమిటీలో ఆంధ్రప్రదేశ్ అహ్లే సున్నతుల్ జమాత్ పాత్ర కీలకంగా ఉండేలా చూడాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. త్వరలో ముస్లిం మైనార్టీల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ అహలే సున్నతుల్ జమాత్ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలను వివరిస్తామని తెలిపారు. ముఖ్యంగా వక్ఫ్ బోర్డు, మస్జీద్ వ్యవహారాలు,ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో కృషి చేస్తామని తెలిపారు.

# ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభల విజయోత్సవ ఆత్మీయ సభ



**జగ్గయ్యపేట ఆగష్టు 19 (వార్తప్రభ)**ఇటీవల పట్టణంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం అయిన సందర్భంగా పట్టణంలోని డిపో సెంటర్లో ఉన్న టీచర్స్ కో.ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం విజయోత్సవ ఆత్మీయ సభ జరిగింది. ఈ ఆత్మీయ సభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన కామ్రేడ్. దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలకు, నూతనంగా ఎన్నికైన బాధ్యులకు పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో సిపిఐ పార్టీ తరపున జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి మొట్ట మొదటి శాసనసభ్యునిగా 3 పర్యాయాలు ఎన్నికైన కామ్రేడ్ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు మహమ్మద్ మన్సూర్, మల్ల కృష్ణ లాంటి మహాపురుషుల ఆదర్శాలను ఆశయంగా తీసుకుంటూ నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. సుదీర్ఘకాలం తర్వాత అంటే 43 సంవత్సరాల తర్వాత జగ్గయ్యపేట పట్టణంలో జిల్లా మహాసభలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా మహాసభలను విజయవంతం చేయటం సాహసోపేతమైన చర్యగా అభివర్ణించారు. పట్టణంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు, కార్మిక సంఘాల వారి సహాయ సహకారాలతో ఈ మహాసభలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ మహాసభలు విజయవంతం చేసేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలంతా ఐక్యంగా ఉంటూ శక్తివంచన లేకుండా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. మొదటిరోజు జరిగిన మహా ప్రదర్శన, బహిరంగ సభ లు జగ్గయ్యపేట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ చేసిన ప్రసంగం జగ్గయ్యపేట పట్టణ వాసుల్ని ఉత్తేజితులను చేసిందని అన్నారు. జిల్లా మహాసభల సహకారానికి సహాయ సహకారాలు అందించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో కమ్యూనిస్టు పార్టీ చేపట్టే ఉద్యమాలకు ప్రజల నుండి సహాయ సహకారాలు అవసరమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలంతా శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పట్టణంలోని అన్ని వార్డులలో కూడా పార్టీ నిర్మాణంపై దృష్టి సారించాలని వార్డుల వారీగా కమిటీలు వేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో అపారమైన సహజ సంపద నెలకొని ఉందని ఇవి కొందరి చేతుల్లోనే ఉండి దోచుకో పడుతుందని,ఈ దోపిడీ నుండి విముక్తిని చేసి ప్రత్యామ్నాయ శక్తిగా ప్రశ్నించే గొంతుక గా సిపిఐ అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. జగ్గయ్యపేటను ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రభుత్వం ప్రకటించాలని,అదేవిధంగా నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న పలు సమస్య లను పరిష్కరించాలని, వేదాద్రి,ముక్త్యాల ఎత్తిపోతల పథకం తో పాటు కే.అగ్రహారం వద్ద పాలేటి పై ఉన్న బ్రిడ్జిని, పోలంపల్లి డ్యాం ను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. పార్టీతో పాటు కార్మిక సంఘాల పటిష్టత కూడా ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బుట్టి రాయప్ప, జూనె బోయిన శ్రీనివాసరావు, అంబోజీ శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు,నీలకంఠం శివప్రసాద్,భోగ్యం నాగులు, చలపతిరావు, మీరా,మా శెట్టి రమేష్ బాబు,మెటికల శ్రీనివాసరావు, కరిసే మధు, ముజీబ్,మస్తాన్,ఆనంద్, కుమారి, రాణి, ఆదెమ్మలను జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ చేతుల మీదుగా మెమెంటోలతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘ నాయకులు ఆనంద్, నారాయణ, భాష,కే.ఆర్.ఆంజనేయులు, ఖాదర్ బాబు, ఎం.శ్రీను ఆటో వర్కర్స్ యూనియన్ నుండి ఆదామ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బలుసుపాడు లో రూరల్ అవేర్నెస్ అండ్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం



**జగ్గయ్యపేట ఆగస్టు 19 (వార్తప్రభ)**గుంటూరు జిల్లా లామ్ లోని సామాజిక విజ్ఞాన కళాశాల ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రస్తుతం రూరల్ అవేర్నెస్ అండ్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాము లో భాగంగా బలుసుపాడు గ్రామంలో నివసిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పై అధ్యయనం చేస్తూ, విద్యార్థులు పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్ పద్ధతులను వినియోగించి గ్రామ మ్యాపింగ్, వేన్ డయాగ్రామ్, సీజనల్ క్యాలెండర్, టైమ్ లైన్ వంటి వ్యాసంగాలను రూపొందించారు. గ్రామంలోని వనరులు, అవసరాలు, సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని, వాటికి శాస్త్రీయ పరిష్కారాలను సూచించడానికి ఇది దోహదపడింది.గ్రామస్తుల సహకారంతో విద్యార్థులు రూపొందించిన గ్రామ మ్యాప్ బలుసుపాడు యొక్క సామాజిక, ఆర్థిక, భౌగోళిక వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించింది. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు గ్రామీణ జీవన విధానంపై లోతైన అవగాహనను కలిగించడమే కాక, గ్రామ ప్రజలకు అభివృద్ధి దిశగా కొత్త ఆలోచనలను అందజేస్తోంది. విద్యార్థుల కృషి, గ్రామ ప్రజల సహకారం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి.

# అంతర రాష్ట్ర సర్వీస్ పేరుతో సరిహద్దులు ప్రాంతాలకు అందని శ్రీ శక్తి పథకం

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



**జగ్గయ్యపేట ఆగష్టు 29 (వార్తప్రభ)** పట్టణంలో గత రెండు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ అని శ్రీ శక్తి పథకం అమలు చేసిన విషయం తెలిసిందే అయితే ఈ పథకం సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆడపడుచులకు అందట్లేదు అని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మీడియా ద్వారా తెలియజేశారు.తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్స్ తెలంగాణ తరహాలో ఆంధ్ర పరిధిలో ఉన్న గ్రామాలకు శ్రీ శక్తి పథకం అమలు చేయాలి.కేవలం 10, 15 కిలోమీటర్లు లో ఉన్న సరిహద్దు గ్రామీణ ప్రాంతాలకు శ్రీ శక్తి పథకం అమలు చేయకపోవడం దారుణం, ప్రభుత్వం పునరాలోచన చేసి రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు శ్రీ శక్తి పథకం అమలు అయ్యేటట్టు చూడాలి.మహిళలు ఉచిత బస్సు పథకం అంతరాష్ట్ర సరిహద్దు గ్రామీణ ప్రాంతాల మినహాయించడంతో మహిళలు యధావిధిగా డబ్బు చెల్లించి టికెట్ తీసుకొని ప్రయాణించాల్సి వస్తుంది.ఈ పథకం ద్వారా మహిళలు ఎక్కువ బస్సులు ఉపయోగించుకుంటారు కావున ప్రభుత్వం బస్ సర్వీసులను పెంచాలి, శ్రీ శక్తి పథకం అమలు చేసే లోపల బస్సులు కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు బస్సు సర్వీసులను పెంచలేదు, బస్సులను కొనుగోలు చేయలేదు.అలాగే ఆర్టీసీ ఉద్యోగాలను భర్తీ చేయాలి.ఏదైతే ఈ అంతర రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ఆడపడుచులకు శ్రీ శక్తి పథకం అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**ఆగస్టు 23 నుండి 31 వరకు 9 రోజుల పాటు వేడుకలు**

**రోజుకొక వినూత్న కార్యక్రమం**

**క్రీడా వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి**



**హైదరాబాద్, ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించినంత ఘనంగా తెలంగాణ రాష్ట్రం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించబోతుందని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు మినిస్టర్స్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలపోస్టర్ ను అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం కూడా నిర్వహించినంత ఉత్సాహభరితంగా దాదాపు తొమ్మిది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను నిర్వహించబోతున్నామని ఆయన అన్నారు.ఆగష్టు 23వ తేదీ నుండి 31వ తేదీ వరకు హైదరాబాద్ నగరం లోని స్పోర్ట్స్ అథారిటీ క్రీడా ప్రాంగణాలతోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేశామని తెలిపారు ఈ ఉత్సవాలలో ఏడాది వయసున్న పిల్లలనుంచి 70 ఏళ్ల కు పైబడినసీనియర్ సిటిజన్స్ వరకు ఈ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా రోజుకొక కార్యక్రమం చొప్పున రూపకల్పన చేశామని తెలిపారు. క్రీడల పట్ల అవగాహన ఆలోచన ఆచరణ అన్న విధంగా ఈ జాతీయ క్రీడా దినోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పాల్గొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు యావత్ క్రీడా కుటుంబ సభ్యులు మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. నూతన క్రీడా విధానం 2025 అమలులో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవాలను అందర్నీ భాగస్వామ్యం చేస్తూ వివిధ విభిన్న కార్యక్రమాలకు రూపకల్పన జరిగిందని ఆయన వివరించారు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవాన్ని మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున క్రీడాకారులను క్రీడాభిమానులను భాగస్వామ్యం చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి, ఖేలో ఇండియా అధికారి డాక్టర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డీ కుల ధ్రువీకరణతో నగరాలకు ఎంతో మేలు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**అమరావతి :ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో నగరాల అభివృదికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్, ఆ సామాజిక వర్గ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు, మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. నగరాలందరికీ ఒకేలా బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం వల్ల ప్రభుత్వ పథకాలు అందుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, నగరాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలకు బీసీ-డీ ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని ఆదేశించామన్నారు. గతంలో కేవలం ఉత్తరాంధ్ర, కృష్ణా జిల్లాలో మాత్రమే నగరాలకు బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసేవారన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ నగరాలందరికీ బీసీ-డీ కులధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు అందే అవకాశం నగరాలకు కలిగిందన్నారు. నగరాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నగరాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్ మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, నగరాల సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం

**- ప్రతి చిత్రమూ స్ఫూర్తిదాయకం, సందేశాత్మకం**

**- సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్**

**- ఘనంగా 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు**



**విజయవాడ, ఆగస్టు 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపంలో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్యసాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు.186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టుకొని దృశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటుందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటున్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్‌కుమార్ అన్నారు.

**ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఫొటో జర్నలిస్టులు. - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ** ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ.. లోటుపాట్లు ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు. ఎంతో ఓపికతో నిబద్ధతతో ఫొటోగ్రాఫర్లు తీసిన చిత్రాలు మనిషి మెదళ్లను కదిలిస్తాయని, అంతటి మహత్తర శక్తి చిత్రానికి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.ప్రపంచ ఫొటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్టు పీవీ కృష్ణారావు, సీనియర్ ఫొటో జర్నలిస్టులు సీహెచ్‌వీ మస్తాన్, సీహెచ్ నారాయణరావు, ఐ అండ్ పీఆర్ శాఖలో సీనియర్ ఫొటోగ్రాఫర్‌గా సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీవీ ప్రసాద్‌లను సత్కరించారు



# దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ఘనంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం..
- కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము.. కూటమి నాయకులు





**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** దేవాలయాల అభివృద్ధికి, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన మండపంలో దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్గా సాయన రాజేష్, ఇతర సభ్యులచే దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేవాలయాల పటిష్టత కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం దేవాలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసులు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రిలను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు అభినందనలు తెలియజేస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, సాయన పుష్పావతి, పొట్లూరి కృష్ణారావు, కోదండ రామయ్య, వడ్డే గిరి, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, లింగం చిట్టిబాబు, ఇమ్మానుయేలు, కొడాలి రామరాజు రామరాజు, అడుసుమిల్లి శివ రాజేష్, ముళ్ళపూడి రమేష్ చౌదరి, వసంతవాడ దుర్గారావు, దేవరపల్లి కోటి, మిగిలినని రమేష్, గోవాడ శివ, షణ్ముఖ రెడ్డి, పల్లెబాట రాజా, యార్లగడ్డ సుధారాణి, నిరంజన్, కొల్లు రమ్య, మాదాల సునీత.. గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, సుంకర గాంధీ, పాలంకి సారథి, సుంకర వెంకట్, పవన్, మీరా షరీఫ్, కోసూరి ఆంజనేయులు, వినోద్, తోట వెంకటేష్, చింతా రామకృష్ణ, బుడమ వీర్రాజు, నీలా సాయికృష్ణ, గుండు వెంకటరావు, గుండా ఉమా మహేష్, పడాల పూర్ణ, మద్రపు పూర్ణ, అక్కడ నరేష్, జనపాల కిరణ్, కళ్యాణి, సౌమ్య, భవాని, దుర్గ, శిరీష, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ అభ్యున్నతే నా ఎజెండా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- సందడి వాతావరణంలో పి.ఏ.సి.ఎస్. కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాలు.. గుంటాకోడూరు, మోటూరు కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము..






**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని రైతాంగ అభ్యున్నతే ఎజెండాగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలం గుంటాకోడూరు, మోటూరు వ్యవసాయ పరపతి సహకార సంఘాల నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు మంగళవారం ఉదయం ఘనంగా జరిగాయి. ముందుగా గుంటాకోడూరు సహకార సంఘం చైర్మన్ గా మెరుగుమాల బసవ పూర్ణయ్య.. మోటూరు సంఘ చైర్మన్ గా చీకటి శేషగిరిరావు అండ్ డైరెక్టర్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ రైతాంగ అభ్యున్నతే ఎజెండాగా పనిచేస్తూ అనేక సమస్యలు పరిష్కరించా మన్నారు. సహకార సంఘాల కమిటీలుగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ తమ పదవులను బాధ్యతగా భావిస్తూ రైతాంగానికి చేయూతనిచ్చే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రైతాంగ సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అనంతరం కమిటీ చైర్మన్లు బసవపూర్ణయ్య, చీకటి శేషగిరిరావు, గుంటా కోడూరు డైరెక్టర్లు బసవయ్య, అంగడాల వెంకటేశ్వరరావు.. మోటూరు సంఘ డైరెక్టర్లు దుంపల వెంకట నరసింహారావు, పంతగాని నరసింహారావులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి పార్టీ నాయకులు అభినందనలు తెలుపుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రగడ్డ రవికుమార్, కూటమి పార్టీల నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కొడాలి రామరాజు, గొరిపర్తి సుబ్బారావు, బసవయ్య, నెర్సు చింతయ్య, అంగడాల సతీష్, అంగడాల భారతి, అంగడాల సతీష్, కొలుసు రాజా, కుటుంబరావు, అమర్, అంగడాల ఆంజనేయులు, కాటూరి శివాజీ, అట్లూరి రమణ ప్రసాద్, బండి మధుబాబు, అక్కల రామాంజనేయులు, అంగడాల వీర్రాజు, రమణ బాబు, గోపి, కటారి ప్రసాద్, యమ్. సంజయ్, నిరీక్షణ రావు, కొలుసు భార్గవ్, రామ నాంచారయ్య, ముళ్ళపూడి రమేష్ చౌదరి, అడుసుమిల్లి శివ రాజేష్, అట్లూరి స్వరూప్, గోవాడ శివ, గొర్రెపత్తి సుబ్బారావు, చీకటి పుణ్యశ్రీ, గంటా చైతన్య, దగ్గుబిల్లి బద్రి, గొర్రె పాండురంగారావు, మానేపల్లి సురేష్, కటారి ప్రసాదు, దుంపల రోహిణి కుమార్, పలువురు కూటమి పార్టీల నాయకులు, రైతులు, పెద్ద సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**రాజాం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజాం ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. యూనియన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త, ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇటీవల మరణించిన ఓ ఫోటోగ్రాఫర్ కుటుంబానికి తమ యూనియన్ తరపున సుమారు పదమూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఫోటోగ్రాఫర్ల ఐక్యతను చాటుకున్నారు. కెమెరా కన్నుతో ఒక్క క్షణంలో బంధించే ఎన్నో చిత్రాలు చరిత్రకు సాక్ష్యాలుగా మలిచే ఫోటోగ్రఫీ వృత్తి ద్వారా జీవనం సాగించడం గర్వంగా ఉందని రాష్ట్ర యూనియన్ నాయకులు సుంకరపల్లి సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు ముడిల చంద్రరావు( చందు), కార్యదర్శి పొగిరి రాము, ముఖ్య సలహాదారు మోడ్రన్ కృష్ణ, కోఆర్డినేటర్ ఎస్ఆర్ మిక్సింగ్ సీతారాం, శిరీష తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆశయాల కోసం పనిచేయటమే మన లక్ష్యం అని కుదరవల్లి మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు మసిముక్కు వేణుగోపాలరావు.. కుదరవల్లి గ్రామంలోని ఆర్&బి రోడ్డు కుదరవల్లి గ్రామంలో ఒక కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద గుంటలుగా పడటం వర్షాలు కురుస్తుండటంతో వాహనదారులు గ్రామ ప్రజలు వేణు గారికి తెలియజేయగా స్పందించిన వేణు.. ఆక్వా రైతు ఎన్. వాసుదేవరావు, మసిముక్కు వేణుగోపాల రావుల వీరిద్దరి సొంత నిధులతో ఆర్&బి రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసినారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అటుగా వెళ్లే వాహనదారులు దాతలకు, ఎమ్మెల్యే రాముకి కృతజ్ఞతలు తెలియజేశారు.

**–గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :**

# సత్యసాయి మహిళా భక్తులు ఆశాజ్యోతి లో అన్నసమారాధన





**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 19 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతినెల 19 వ తేదీన నిర్వహించే మహిళా దినోత్సవం లో బాగంగా ఈ నెల హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండికేపెడ్ వెల్ఫేర్ సొసైటీ లో నిర్వహించారు. ఆశా జ్యోతి లో ఉన్న 80 మంది దివ్యంగా బాలలకు సాయి మహిళా బక్తులు విందుభోజనం ఏర్పాటు చేశారు. ముందుగా సత్య సాయి బాబా భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దివ్యంగ బాలలకు ప్రేమతో భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల భవానీ, బెక్కం శ్రీలక్ష్మి, కోసూరి మాధవీ, చలసాని రాధారాణి, యార్లగడ్డ దమయంతి దేవి, ఆకిరెడ్డి వేంకటేశ్వరమ్మ, కిల్లంపల్లి గంగాదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బెక్కం వేంకటేశ్వరరావు, నాగిరెడ్డి వెంకట కృష్ణ సహకారం అందించారు. ఆశా జ్యోతి వ్యవస్థాపకులు మరీదు వెంకటస్వామి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గో సేవ చేసి గోవులకు మేత అందజేశారు.

# ఘనంగా ముగిసిన గురుపౌర్ణమి మండల దీక్ష కార్యక్రమములు

- మాతృశ్రీ మండలి సభ్యులచే భజన కార్యక్రమములు.. గుమ్మడి హనుమాన్ చౌదరి -సునీత దంపతులచే శ్రావణమాసం సారె సమర్పణ.. దేవాదాయ శాఖ చే అన్నప్రసాద వితరణ..





**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక గౌరీ శంకర్ పురం లో వేంచేసిన శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం ఉపాలయం అయిన శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో సాయిబాబా గురు పౌర్ణమి మండల దీక్ష కార్యక్రమములు నెల రోజులు పాటుగా అత్యంత వైభవముగా నిర్వహించిన సందర్భంగా ఈరోజు ముగింపు కార్యక్రమమునకు గాను మాతృశ్రీ మండలి సభ్యులచే శ్రీ బాబా వారికి భజన కార్యక్రమములు బాబా పారాయణం నిర్వహించి ఉన్నారు. శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానములో శ్రీ పార్వతీ అమ్మవారికి గుమ్మడి హనుమాన్ చౌదరి సునీత దంపతులు శ్రావణమాసం సారెను సమర్పించి ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు మాట్లాడుతూ శ్రావణమాసం యందు పార్వతి అమ్మవారికి సారే సమర్పించడం హర్షించదగ్గ విషయమని విరాళాధాతలను ప్రత్యేకంగా అభినందించి ఉన్నారు. అదేవిధంగా మాతృశ్రీమండలి సభ్యుల ద్వారా దేవస్థాన ప్రాంగణం యందు వివిధ కార్యక్రమంలో అత్యంత వైభవపేతముగా నిర్వహించుటకు సహకరించినందులకు గాను మాతృశ్రీ మండలి ఆర్గనైజర్ చింతపల్లి విజయలక్ష్మి మరియు సంకుల దుర్గాంబ చిన్ని మరియు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి ఉన్నారు. గురు పౌర్ణమి మండల దీక్ష ముగింపు సందర్భముగా దేవస్థానం యందు శ్రీ సాయిబాబా వారి అన్న ప్రసాద వితరణ అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలియచేశారు.

# గుడివాడలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

-వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో మెట్రో శ్రీనుకు ఘనసత్కారం..






**గుడివాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో మెట్రో స్టూడియో అధినేత మువ్వల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ శేగు వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వల్ల మన ప్రతిబింబాన్ని మనము మన బంధుమిత్రులు మన సంతానం భవిష్యత్తులో చూసుకునే విధంగా రూపు దిద్దుతున్న ఫోటో గ్రాఫర్లను అభినందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యురాలు శేగు బబిత, కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, నేత్రదాన ప్రోత్సాహకులు మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**సీనియర్ ఫోటోగ్రాఫర్ నగేష్ కు ఘనంగా సత్కారం.. :** ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ (ఎఫ్పిఎఫ్) ఆధ్వర్యంలో షాలిమార్ వీడియో అధినేత గోకవరపు నగేష్ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి.. అభినందించారు. ఈ సందర్భంగా ఎఫ్పిఎఫ్ కన్వీనర్ డిఆర్బీ ప్రసాద్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో సీనియర్ ఫోటోగ్రాఫర్ గా నగేష్ అందించిన సేవను పలువురి మన్ననలు అందుకున్నవి అన్నారు. బ్లాక్ అండ్ వైట్ ఫోటోగ్రఫీ నుండి నేటి సాంకేతిక ప్రక్రియలో ఉన్న ఫోటోగ్రఫీలో నగేష్ అందించిన సేవలు ఫోటోగ్రాఫర్లు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, జేసీస్ పూర్వ అధ్యక్షులు తాడిపర్తి శ్రీనివాస్, వాసవి క్లబ్ జిల్లా నాయకులు గాదె మోహన్ బాబు, ఎన్జీవో నాయకులు షేక్ ఫరీద్భాష.. లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కు అండగా యూనియన్ సభ్యులు



**అమలాపురం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తోటి డ్రైవర్ కనకాల వెంకటేశ్వరరావు (దొరబాబు) కు అమలాపురం రథసారథి యూనియన్ కమిటి ప్రెసిడెంట్ వాసంశెట్టి సత్యానందం ఆధ్వర్యంలో చికిత్స నిమిత్తం యూనియన్ సభ్యుల ద్వారా సేకరించిన రూ.7500లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది, అలాగే ముమ్మిడివరం మండలం పల్లవారిపాలెంకు చెందిన చికురుమిల్లీ శ్రీనివాసరావు (డ్రైవర్)తన సొంత ఖర్చు తో 25 కేజీల రైస్ పేకెట్ అందించడం జరిగింది. ఈ సందర్బంగా కమిటి ప్రెసిడెంట్ సత్యానందం అడిగిన వెంటనే స్పందించి సహాయం చేసిన ప్రతి డ్రైవర్ సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం రథసారథి యూనియన్ కమిటి వైస్ ప్రెసిడెంట్ దంగేటి దుర్గా ప్రసాద్, సెక్రెటరీ మంద దుర్గారావు,ట్రెజరర్ యర్రా నరసింహ స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సేవలందిస్తున్న కె.వి.ఆర్



**విస్సన్నపేట,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** స్థానిక కె.వి.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కె.వి.ఆర్ ఒకేషనల్ అండ్ జూనియర్ కాలేజీ సంయుక్త సారథ్యంలో విద్యా బోధనతో పాటు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సేవలు కూడా అందిస్తున్నట్లు కె.వి.ఆర్ సంస్థల అధినేత కే వెంకటేశ్వరావు మీడియా సమావేశంలో తెలియజేశారు. కింగ్డమ్ ఎడ్యుకేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ జాబ్ ట్రైనింగ్ ఇంటర్ విద్యార్థులకు అందిస్తున్నామని మరోవైపు ఆంధ్ర నాగార్జున శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీల ఆధ్వర్యంలో డిగ్రీ పీజీ కోర్సులకు జీవనాధారంగా పార్ట్ టైం ఉద్యోగాలు చేసే వారికి తమ సంస్థ నందు సేవలందిస్తున్నట్టు చెప్పారు. సొంత స్టడీ మరియు ఎగ్జామ్స్ సెంటర్ కలిగిన ఇన్స్టిట్యూట్ ఉన్నట్లు ఆయన చెప్పారు. సెప్టెంబర్ 15వ తేదీ లోపు గడువు ముగుస్తున్నందున ఆసక్తి కలిగిన గృహిణులు మరి ఇతర ఉద్యోగాలలో ఉన్నవారు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# ఏనుగుల నర్సిరెడ్డి కీ నివాళి అర్పించిన మాదల



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని లింగగూడెం గ్రామానికి చెందిన ఏనుగుల నర్సిరెడ్డి (వైన్ షాప్ రెడ్డి)సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదల శ్రీనివాసరరావు ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం అశ్రు నివాళులు అర్పించిన్నారు..

# టీచర్స్ డే సందర్భంగా ఎంఈఓ లకు కూడా అవార్డులు అంద చేయాలి

-ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం విజ్ఞప్తి



**విజయవాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల విద్యాశాఖ అధికారులకు కూడా అవార్డులు అందజేయాలని ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదే విషయమై విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు సామల తెలిపారు. విద్యా శాఖలో క్షేత్రస్థాయిలో విద్యారంగ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటంలో మండల విద్యాశాఖ అధికారులు కీలక పాత్రను పోషిస్తున్నారని, విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంఈఓల సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చి గౌరవించడం ఎంతో హర్షణీయమని, అదే మాదిరిగా ఎంఈఓల సేవలను కూడా గుర్తించి, విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందచేస్తే ప్రోత్సాహకరంగా ఉంటుందని విద్యామంత్రికి తమలేఖలో విజ్ఞప్తి చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న హౌసింగ్ ఏఈ సతీష్



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** విధి నిర్వహణ లో ఉత్తమ సేవలందించిన పెనుగంచిప్రోలు హౌసింగ్ ఏఈ సతీష్ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. సోమవారం విజయవాడ లోని కలెక్టర్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ,లక్ష్మిశ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. హౌసింగ్ ఏఈ సతీష్ మాట్లాడుతూ మొదటిసారిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ఏ రకమైనటువంటి అనుభూతినీ కలిగి ఉన్నానో... నిత్యం అదే అనుభూతిని అదే భక్తిశ్రద్ధలతో ఉన్న విధి నిర్వహణ చేస్తూ ఉంటానని, తనకు సమాజ శ్రేయస్సు ప్రజా సంరక్షణ తన బాధ్యతగా ఎప్పుడు ఆలోచన విధానం కలిగి ఉంటానని తెలియజేశారు. చట్టపరమైనటువంటి చర్యల్లో భాగంగా తన పై అధికారులు తనకు ఏ పని అప్ప చెప్పిన సమాజ శ్రేయస్సు కోసం నిత్యం అందుబాటులో ఉంటానని, తను శాఖలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఎప్పుడు ఏ బాధ్యత అప్ప చెప్పినా క్రమశిక్షణ పరంగా ముందుండి ఆ బాధ్యతను నెరవేర్చుట%శీ%లో తన సాయ శక్తుల ప్రయత్నం చేస్తానని అందుకు తన పై అధికారుల తోడ్పాటు తనకు ఎంతో అవసరమని, అలానే తనతో పాటు పనిచేసే సిబ్బంది సహయ సహకారాలు ఎప్పటికీ తన వెంట ఉంటాయని, వారందరికీ తను ఎప్పుడు కృతజ్ఞతా భావం కలిగి ఉంటానని ఈ సందర్భంగా సతీష్ తెలియజేశారు..

# చంద్రగూడెం పీఏసీఎస్ చైర్మన్ గా మోర్ల వెంకట రోశాలు

- కమిటీ సభ్యులుగా పి.తిరుపతిరావు,తోక నాగరాజు
- త్రిసభ్య కమిటీని బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు





**మైలవరం,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** మైలవరం మండల పరిధిలోని చంద్రగూడెం పీఏసీఎస్ చైర్మన్ గా మోర్ల వెంకట రోశాలు,కమిటీ సభ్యులుగా పి.తిరుపతిరావు, తోక నాగరాజు మంగళవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు త్రిసభ్య కమిటీ సభ్యులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ కమిటీ సభ్యులు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ రాజకీయాలకు అతీతంగా వారికి విశేష సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని, వారికి అండగా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.అనంతరం పలువురు లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పుల్లూరు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా వజ్రాల సురేష్ రెడ్డి కమిటీ సభ్యులుగా యు.వెంకట నారాయణ, వై వి శ్రీనివాసరావు**

మైలవరం మండలంలోని పుల్లూరు ది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పీఏసీఎస్) త్రిసభ్య కమిటీ చైర్మన్ గా వజ్రాల సురేష్ రెడ్డి,కమిటీ సభ్యులుగా యు.వెంకట నారాయణ, వై వి శ్రీనివాసరావు మంగళవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు త్రిసభ్య కమిటీ చైర్మన్, సభ్యులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు ప్రధాన ధ్యేయంగా త్రిసభ్య కమిటీ సభ్యులు సేవలు అందించాలన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలన్నారు. సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణతో మంచి ఫలితాలు ఉంటాయనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలు సొమ్ము కూడా 24 గంటల లోపు రైతులకు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే స్వర్ణాంధ్ర సాకారం

- ప్రజలకు అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా..
- ఏడాదిలోనే హామీలన్నీ అమలు చేశాం
- మన ఊరు - మన సుభాష్ కార్యక్రమంలో మంత్రి సుభాష్




**కాజులూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం జగన్నాథగిరి గ్రామంలో నిర్వహించిన మన ఊరు- మన సుభాష్ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు వివరించారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుం దన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చించి పనిచేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే నియోజకవర్గానికి రూ.125 కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామన్నారు. మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. మంత్రి స్పందిస్తూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఒక్కరికి తాగునీరు పుష్కలంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రధాన్యత నిచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న మన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసి ప్రజల చేత మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రేయింబవళ్లు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా పని చేయాలి..

**-నియోజకవర్గ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.**



**అవనిగడ్డ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** భారీ వరద నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కృష్ణానది వరద, ఇటీవల చేపట్టిన ముంపు నివారణ చర్యలను సమీక్షించారు. రానున్న వరద నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ముందస్తు చర్యలను అధికారులు వివరించారు. ఏటిమొగ, గుల్లలమోద, కొత్తపాలెం, విశ్వనాథపల్లి, పిట్టల్లంక, లింగన్నకోడు, కోడూరు, ఉల్లిపాలెం, ఉత్తర చిరువోలులంక, అయోధ్య ఔట్ ఫాల్ స్లూయిజుల వద్ద వరద సమయంలో సముద్రంలో నుంచి వరద నీరు డ్రైనేజీల ద్వారా ఎగువకు రాకుండా అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల వర్షాలకు 35 చోట్ల పంట కాలువల గట్లు దెబ్బతినగా మరమ్మత్తులకు అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, పంచాయతీ రాజ్ ప్రాజెక్టుల రోడ్ల మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో పంట నష్టంపై చర్చించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల డీఈఈలు బీబీఎస్ గణపతి, జే.బాబూ నాయక్, ఎం.రమేష్, పగడాల సురేష్ బాబు, ఏడీఏలు జయప్రద, శ్యామల, ఏఈఈలు, హెచ్ఓలు, ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పిఏ సి ఎస్ చైర్మన్ బోస్ ను సన్మానించిన ప్రజాప్రతినిధులు



**కంకిపాడు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** మండలంలోని నెప్పల్లి గ్రామంలో నూతనంగా వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన చలసాని జోగేంద్రనాథ్( బోస్), డైరెక్టర్లుగా దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరావు లను, చలివేంద్రపాలెం మాజీ ఉపసర్పంచ్ కోసూరి శ్రీనివాసరావు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నెప్పల్లి సర్పంచ్ కొనతం గిరి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సేవలను అందించడంలో పిఏసిఎస్ కీలక పాత్ర



**కోడూరు,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** వ్యవసాయ రంగంలో పి ఎస్ సి ఎస్ లు రైతులకు ఆర్థిక సహాయం సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కోడూరు కే డి డి సి బ్యాంక్ మేనేజర్ ఎం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం లింగారెడ్డి పాలెం పిఏసిఎస్ వద్ద చైర్మన్ కోట సుబ్బారావు చేతుల మీదగా రూ 18,60,000/- రుణాలు (చెక్కులు) రైతులకు అందించారు.స్థానిక రైతులు ఎదుర్కొంటున్న ప్రత్యేక అవసరాలకు తక్కువ వడ్డీ రేట్లకు పిఏసిఎస్ లు రుణాలను అందిస్తాయని తెలిపారు. ఈ రుణాలు రైతులు తమ వ్యవసాయ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడతాయన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ చైర్మన్ కోట సుబ్బారావు దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యర్రం శెట్టి శ్రీ దుర్గా, యర్రంశెట్టి దామోదర్ రావు, సూపర్వైజర్ ఎన్ వి ఎస్ పూర్ణచంద్రరావు, బ్యాంక్ సీఈవో చిట్టిప్రోలు వెంకట సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

# ముడా నిధులతో రామన్న మోడీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన...



**కృత్తివెన్ను,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం ములపర్రు గ్రామము నుండి రామన్నమోడి గ్రామము వరకు రు. 20.00 లక్షల ముడా నిధులతో పాడైన పి.వి.సి. పైపు లైన్ యొక్క పనులను తిరిగి పునరుద్ధరణ చేయుటకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మట్టా ప్రసాద్ ఈ సందర్భంగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గానికి ముడా నిధులను కేటాయించిన ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నాం. మీరు ఇచ్చిన మద్దతుతో అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండుకళ్లుగా చేసుకుని ముందుకు సాగుతున్నాం. రాబోయే నాలుగేళ్లలో పెడన నియోజకవర్గంని మరింత అభివృద్ధి చెయ్యడానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రజల ఆశలకూ, అవసరాలకూ అనుగుణంగా ప్రణాళికను అమలు చేస్తూ, అభివృద్ధి చేయాలనె సంకల్పంతో పనిచేస్తున్నాం ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ కాకినాడ గొడారిగుంటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువాలతో ఘనంగా స్వాగతం పలికి అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు.

# సేవ జీవిత ఆశయం కావాలి: డాక్టర్ చప్పిడి



**కాకినాడ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** సేవను జీవిత ఆశయంగా చేసుకుంటే మంచిదని మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత మానవ సేవకు వినియోగిస్తే జన్మ సార్థకం అవుతుందని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు జన్మదిన పురస్కరించుకొని ఎందరు పాలెం గ్రామంలో కొప్పిశెట్టి నాగబాబు ఆధ్వర్యంలో జన్మదిన కేకును కట్ చేసి ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు ఈ శిబిరంలో సుమారు 120 మందికి రక్తపోటు మధుమేహ పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేసారు.అలాగే ఇంద్రపాలెం ఎలిమెంటరీ స్కూల్లో పిల్లలు అందరికీ పండ్లు, బిస్కెట్స్,చాక్లెట్స్ పంపిణీ చేసారు.అదేవిధంగా ఇంద్రపాలెంలో ఉన్న అమ్మ వృద్ధుల ఆశ్రమంలో కూడా పండ్లు పంపిణీ చేసారు.సానా సతీష్ బాబు మరిన్ని ఉన్నత పదవులు చేయాలని పేదవారికి అండగా నిలవాలని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి ఆకాంక్షించారు కొప్పి శెట్టి నాగబాబు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో సానా సతీష్ ఉంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో చెల్లుబోయిన ప్రకాష్ ,నాగరాజు , శ్రీరాములు, స్వామి నగర్ మాజీ ఎంపిటిసి కొండా వినాయక సాయి, రాయుడు శ్రీను, కాళ్ల శ్రీను తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# అధికార యంత్రాంగం అంతా సంసిద్ధం..

- జిల్లా కలెక్టర్ డికె బాలాజీ.
- నాగాయలంక మండలంలో ఆకస్మిక పర్యటన.






**నాగాయలంక/అవనిగడ్డ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** జిల్లాలో వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అంతా సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వరద పరిస్థితిని పరిశీలించేందుకు నాగాయలంక మండలంలో పర్యటించారు. తొలుత జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన నాగాయలంకలో శ్రీరామ పాద క్షేత్ర ప్రాంతాన్ని సందర్శించి అక్కడ వరద నీటి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి అక్కడ తహసిల్దారు, జలవనరుల శాఖ ఇంజనీర్లు, మత్స్యశాఖ అధికారులతో కాసేపు వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ పంటిలో బయలుదేరి ఎదురు మొండికి వెళ్లి అక్కడ గొల్లమందకు వెళ్లే మార్గంలో తెగిపోయి పునరుద్ధరించిన 700 మీటర్ల రహదారిని పరిశీలించారు. మొన్నటి వరదల సందర్భంగా రహదారి తెగిపోవడంతో వెంటనే ఇసుక మూటలు, మట్టి, సరుగుడు చెట్ల గుంజలతో పంచాయతీరాజ్ ఇంజనీర్లు ఆ రహదారిని బాగుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ నుండి ప్రస్తుతం 4.3 లక్షల క్యూసెక్కుల నీరు కృష్ణానదికి వదిలారని, కృష్ణా నది పరివాహ ప్రాంతాల్లో వరద పరిస్థితి ఎలా ఉందో గమనించడానికి, క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఏ మేరకు సిద్ధంగా ఉన్నారో పరిశీలించేందుకు నాగాయలంక మండలంలో పర్యటనకు వచ్చామన్నారు. వరద పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగులందరికి సెలవులు రద్దు చేశామని, అందరూ తప్పనిసరిగా వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. కావలసిన నిత్యావసర వస్తువుల అన్ని నిల్వలు, పడవలు, మత్స్యకారులను సిద్ధంగా ఉంచుకున్నామన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. వరద నీటి ప్రవాహం పెరిగితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించామన్నారు. వారికోసం ప్రత్యేకంగా పునరావాస సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ ప్రజలకు కావలసిన నాణ్యమైన ఆహారము, మంచినీరు, వైద్య సదుపాయం ఉంటుందన్నారు. ప్రకాశం బ్యారేజీ లోకి ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు పెరిగే అవకాశం ఉందని, ఆ ప్రకారం 6 లక్షల నుంచి 7 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావచ్చన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దారు ఆంజనేయ ప్రసాదు, ఎంపీడీవో ప్రవీణ్, జలవనరుల శాఖ డిఈ గణపతి, ఏఈ రవితేజ, పంచాయతీరాజ్ ఏఈ సురేష్ బాబు,మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు సునీత, ప్రతిభ,నాచుగుంట సర్పంచ్ నాగబాబు తదితర అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం తిరుమల కొండపై వరకు పొడిగింపు..

- ఘాట్ రోడ్డు కాబట్టి సిట్టింగ్ వరకే అనుమతి.
- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ ప్రకటన.



**అవనిగడ్డ,ఆగష్టు 19 (వార్తాప్రభ) :** మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం తిరుమల కొండపై వరకూ పొడిగించినట్లు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ప్రకటించారు. తిరుమల కొండపైకి వెళ్లేందుకు ఘాట్ రోడ్డు కావటంతో సిట్టింగ్ వరకే అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. మంగళవారం చల్లపల్లి బస్టాండ్,అవనిగడ్డ ఆర్టీసీ బస్టాండును ,చైర్మన్ నారాయణ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కే.వెంకటేశ్వర్లు ఆకస్మికంగా పరిశీలించారు. బస్టాండులో, బస్సుల్లో మహిళా ప్రయాణికులతో మాట్లాడి వారి సంతోషాన్ని పంచుకున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ టిక్కెట్లు అందచేశారు. బస్టాండులో మహిళల, పురుషుల మరుగుదొడ్లను పరిశీలించారు. ఉచిత ప్రయాణ పథకం ప్రారంభించిన నేపథ్యంలో పెరిగే మహిళా ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్ హనుమంతరావుకు సూచించారు. మరుగుదొడ్లలో రన్నింగ్ వాటర్ నిర్వహించాలని, బస్సుల వద్ద తోపులాట లేకుండా క్యూ లైన్ నిర్వహించాలని ఆదేశించారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తగిన భద్రత చర్యలు చేపట్టాలని, దొంగతనాలకు అవకాశం ఇవ్వకుండా ప్రయాణికులను నిత్యం అప్రమత్తం చేయాలని సూచించారు. బస్సులను ఎప్పటికప్పుడు కండీషనులో ఉంచుకోవాలని, సిబ్బందిని అందుబాటులో పెట్టుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం చైర్మన్ నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి మహిళల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్రంలో ఈ నెల 16వ తేదీ పది లక్షల మంది, 17వ తేదీ 15 లక్షల మంది, 18వ తేదీ 18లక్షల మంది ఉచిత బస్సు ప్రయాణం చేశారని వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలకు రోజుకు రూ.ఆరు కోట్ల 30 లక్షలు లబ్ది కలుగుతుందని వివరించారు. ముఖ్యంగా ఆసుపత్రులకు, పుణ్యక్షేత్రములకు వెళ్లే మహిళలు, చిరుద్యోగాలు చేసే మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర మహిళలు క్రమశిక్షణతో ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకుంటున్నారని అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, బీజేపీ నియోజకవర్గ నాయకులు జీవీ నగరాయలు, టీడీపీ తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, ఎంపీటీసీ బొప్పన భాను, నాయకులు గుడివాక శివరావు, లుక్కా పిచ్చియ్య, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188